వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 29, నవంబర్, 2022 16 పేజీలు

## ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పిఎం కిసాన్ పథకం వర్తించదు



16లో..

# అడుగడుగునా ఆందోళన





2 లో..

- షర్మిల పాదయాత్రలో టిఆర్ఎస్ నిరసనలు
- ఉదయమే హెచ్చరించిన పోలీసులు
- జల్లి నుండి మొదలైన ఆటంకాలు
- లింగగిరిలో ఉద్రిక్త వాతావరణం
- బస్సుకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు
- మూకుమ్మడిగా తరలివచ్చిన టిఆర్ఎస్ శ్రేణులు
- వైఎస్సార్, టిఆర్ఎస్‌లు పోటాపోటిన ఆందోళనలు
- వైఎస్సార్ ఫ్లెక్సీలకు నిప్పంటించిన కార్యకర్తలు
- భారీగా తరలివచ్చిన పోలీస్ యంత్రాంగం
- దాడి క్రమంలో పోలీసుల ప్రేక్షకపాత్ర
- యాత్ర వాహనాల ధ్వంసం
- షర్మిల అరెస్టు హైదరాబాద్‌కు తరలింపు

ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:
ప్రజాప్రస్థానం పాదయాత్ర ఉద్రిక్తంగా మారడంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు రోజుల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం మీద నర్సంపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ప్రభుత్వంపై, స్థానిక ఎమ్మెల్యేపై ఘాటైన వాఖ్యలు చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సొంత మండలమైన నల్లబెల్లి మండలంలో చేసిన వాఖ్యలు నల్లబెల్లి మండలంలో దళిత ముఖ్యమంత్రి నుంచి దళిత బంధు వరకు కేసిఆర్ ఇచ్చిన హామీలన్ని మోసాలేనని షర్మిల మండిపడ్డారు.

### ఉపాధికల్పనా పథకం
## లక్ష్యాలను పూర్తిచేయాలి



16లో..

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

# కుటిల నాటకం

పైసలు కోసం ఎన్ని పాపాలకైనా సిద్దమేఅన్న సంకేతాలు ఇస్తున్నారు ములుగు డిసిఓ కార్యాలయంలోని అవినీతి కింగ్. తాను చేసిన తప్పలను కప్పిపుచ్చుకునేందుకుగానూ ఇంకా దొడ్డిదారి ప్రయత్నాలనే నమ్ముకొని కొత్తవివాదాలకు దారితీస్తున్న ఆయన అమాయక ఆదివాసీలను తప్పదారి పట్టించే పనిలో పడ్డారు.

ప్రభాతవార్త ప్రతినిధి, ములుగు:

- పనికిమాలిన పన్నాగం
- వార్త కథనాలపై అవినీతికింగ్ అక్కసు
- ఆదివాసీలను ఉసిగొల్పే ప్రయత్నం
- జనం మెచ్చని ఆదివాసీనేతతో హడావిడి
- పరిధి దాటుతున్న రెవెన్యూ ఉద్యోగి

2 లో..



# అడుగడుగునా ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజాప్రస్థానం పాదయాత్రలో భాగంగా శనివారం ఆమె ధ్వజమెత్తారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి, నర్సంపేట, చెన్నారావుపేట మండలాల్లో పర్యటించిన ఆమె ఓట్ల కోసమే కేసిఆర్ వస్తారని కేసిఆర్ ఎనిమిదేళ్ల పాలనలో 8వేల మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలు చేసుకున్నారని ఆమె ద ్వజమెత్తారు. టిఆర్ఎస్ నాయకులందరు ఎమ్మెల్యే, మంత్రులు అవినీతికి మారుపేరుగా మారారని ఆమె ఆరోపించారు. అభివృద్ధిలో పెద్దిది చిన్న బుద్ధి, కాని భూ దందాలో పెద్ద బుద్ధి అని విమర్శించారు. గత కాలంలో రాళ్లవానతో 20వేల ఎకరాలతో పంట నష్టం జరిగితే ఒక్క రైతును కూడా ఆదుకున్న పాపన పోలేదన్నారు. 15 రోజుల్లో నష్టపరిహారం చెల్లిస్తామని గాలిమోటర్లలో వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు నేటి వరకు పరిహారం చెల్లించకుండా మొహం చాటేసి ఓట్లు అడగడానికి ఏమాత్రమైన చిత్తశుద్ధి ఉండాలని ఆమె ఎద్దేవా చేశారు.

### షర్మిలకు గాయాలు...

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలను పోలీసుల వలయంలో చుట్టుముట్టడంతో ఆమెను ఈడ్చుకు వెళ్లి జీపులో వేసే క్రమంలో పోలీసుల ఒత్తిళ్లు, ఉద్రిక్త వాతావరణంలో ఆమె పెద్దవికి గాయమైంది.

### పోలీసుల ముందస్తు హెచ్చరిక....

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అద్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రజా సంకల్ప పాదయాత్ర స్థానిక రాజపల్లి గ్రామం నుండి సోమవారం ఉదయం మొదలైంది. నర్సంపేట పట్టణంలో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై షర్మిల చేసిన అనుచిత వాఖ్యలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీవ్రంగా పరిగణించినట్లు తెలుస్తోంది. శాంతిభద్రతల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలో భాగంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగానే నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు, పరకాల, మామునూరు ఏసీపీలు శివరామయ్య, నరేష్ మరో ఆరుగురు సీఐలు స్థానిక ఎస్ఐ మహేందర్‌లతో కలిసి పోలీసు బృందం ఉదయమే షర్మిల బస చేసిన గుడారం వద్దకు చేరుకున్నారు. అర గంట వరకు చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. పరిస్థితులు బాగ లేవని పోలీసులు హెచ్చరించగా అవేమి లెక్కచేయక ప్రజాస్వామ్య పాదయాత్రలో తాము పాదయాత్ర కొనసాగిస్తామని షర్మిల యాత్రను ప్రారంభించారు. రాజపల్లె, ముగ్దుంపురం మీదుగా చెన్నారావుపేట పాదయాత్ర చేరుకుంది.

### ప్లెక్సీల కాల్చివేత....

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రజాప్రస్థాన పాదయాత్రలో 3500 కిలో మీటర్ల పాదయాత్రను పూర్తి చేసుకొని నర్సంపేట మీదుగా చెన్నారావుపేట మండలానికి చేరుకోగా ఆమె ఆదివారం రోజున ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేశారని నర్సంపేట నియోజకవర్గ అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు షర్మిల ప్లెక్సీలను నర్సంపేట నెకొ ౦ంద ప్రధాన రహదారిపై కాల్చివేయడం జరిగింది.

### షర్మిల క్యారవ్యాన్‌కు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు.....

చెన్నారావుపేట మండలం జల్లి మీదుగా లింగగిరి పోయే క్రమంలో అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డు మీదనే షర్మిల క్యారవ్యాన్‌ను కొంత మంది అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిప్పంటించారు. దీనిపై అప్రమత్తమైన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ శ్రేణులు వెంటనే నిప్పు ఆర్పడంతో ప్రమాధం నుంచి బయటపడటం జరిగింది. దీనిపై వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేశారు. ఇందుకు కారకులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలంటూ నినాదాలు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని ఇలా దాడులు చేయడం సరికాదన్నారు. దాడులు జరుగుతున్న క్రమంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించి పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు.

### ఇరు పార్టీల ఆందోళనలతో ఉద్రిక్తత....

కాగా లింగగిరిలో టిఆర్ఎస్ వైఎస్ఆర్ దర్నా రాస్తారోకోలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. యాత్ర కొనసాగించాలంటూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దానిని అడ్డుకునేందుకు టిఆర్ఎస్ శ్రేణుల కవ్వింపు చర్యలతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్పటికే భారీగా మొహరించిన పోలీసు యంత్రాంగానికి ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. క్షణ క్షణానికి అనూహ్య పరిణామాలు జరిపిన నేపథ్యంలో పోలీసుల సహనానికే పరీక్షగా మారిపోయింది.

### బలవంతంగా షర్మిల అరెస్టు....

నేను విక్టిమ్‌ను నిందితురాలును కాదంటూ ఆమె పోలీసులపై ధ్వజమెత్తారు. ఆమె బస్సును, వాహనాలను ధ్వంసం చేసిన వారిన అరెస్టు చేయాలని ఆమె పోలీసులతో వాగ్వివాదం చేశారు. వారిని అరెస్టు చేయకుండా లాండ్ ఆర్డర్ సమస్య అంటూ నన్ను అరెస్టు చేయడం సరికాదన్నారు. లాండ్ ఆర్డర్ ప్రాబ్లమ్‌ను క్రియేట్ చేసింది టిఆర్ఎస్ పార్టీ నాయకులు సహకరించింది పోలీసులు అంటూ ఆమె మండిపడ్డారు. షర్మిలను బలవంతంగా పోలీసులు అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరళించినట్లు తెలుస్తోంది. ఇందుకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ముచ్చెమటలు పట్టించారు. మరికొంత మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులను భలవంతంగా అదుపులోకి తీసుకున్నారు.

### అరెస్టు అనంతరం మరోసారి బస్సు ధ్వంసం... ప్లెక్సీల కాల్చివేత...

కాగా లింగగిరిలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరోసారి తమ యొక్క ప్రతాపాన్ని చూపించారు. యాత్రలో ఉన్నటువంటి పలు వాహనాలను ధ్వంసం చేయడమే కాక ప్లెక్సీలను సైతం కాల్చివేశారు. అలాగే క్రాస్‌రోడ్డులో ఉన్నటువంటి వైఎస్ఆర్ విగ్రహానికి నిప్పంటించారు. ఈ ఘటనలో ధ్వంసమైన వాహనాలను పోలీస్టేషన్‌కు తరళించారు.













# కుటిల నాటకం

(మొదటి పేజీ తరువాయి..)

జనం జనం మెచ్చని ఓ ఆదివాసీ నేతను ములుగుజిల్లా కేంద్రంలో రెవెన్యూశాఖకు చెందిన ఓ ఉన్నతస్థాయి అధికారి అండ ఉందనే పేరుతో పెట్రేగుతున్న వెంకటాపురంలో పనిచేస్తున్న ఓరెవెన్యూ ఉద్యోగి ఉసిగొల్పి మీడియాలో వచ్చిన కథనాలకు వ్యతిరేకంగా మాట్లాడించి ఏదోచేసేద్దామనే కుతంత్రపు ఆలోచనలు చేస్తున్నాడు.సొసైటీలపేరుతో చేసిన అడ్డగోలు వ్యవహారాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో వాటిని కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగా కుట్రరాజకీయాలకు పాల్పడి మరింత చులకన అవుతున్నారు.

మీడియాలో వచ్చే కథనాల్లో అవాస్తవాలు ఉంటే దానికి సంబందించిన అధికారులు వాస్తవిక పరిస్థితులు వివరిస్తూ వివరణ ఇచ్చే అవకాశాలు ఉంటాయి.అయితే అడ్డంగా తప్పులు చేసేసి వాటిని సరిచేసుకోలేని కొందరు అవినీతిపరులు అడ్డదారిలో తాము చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరిని పావులుగా వాడుకొని ఎదో చేసేద్దామనే కలులు కంటూ ఉంటారు.అలాంటి పరిస్థితే ప్రస్తుతం ములుగు డిసిఓ కార్యాలయంలో నెలకొంది.జిల్లాలోని ఇసుక సొసైటీల ఏర్పాటుకు సంబందించి ఒక్కో సొసైటీకి రూ.2లక్షలుపైగా డిమాండ్‌చేసిమరీ తీసుకుంటారనే తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ కార్యలయంలోని అవినీతికింగ్ అక్రమాలకు సంబందించి వార్తలో వరుసకథనాలు ప్రచురితమైన నేపథ్యంలో వాటినుండి అడ్డదారిలో తప్పించుకునే ప్రయత్నాలను ప్రారంభించారు.అందుకోసం వెంకటాపురం మండలానికి చెందిన ఇద్దరు బకరాలను ఎంచుకొని వారిద్వారా గిరిజన సొసైటీలపై దుష్ప్రచారం చేస్తున్నరనే ప్రకటనలు చేయించారు.ప్రకటన చేసిన వారిలో విశ్వసనీయత ఉంటే వారి మాటలకు విలువలు ఉంటాయి.కానీ అందులో ఒక్కరు ఇప్పటికే ఓ సొసైటీకి సంబందించిన కమిటీలో తన కుటుంభసబ్యుల అండను చూసుకొని ఆదివాసీలకు అందాల్సిన సొమ్ములను ఇంకా వారికి ఇవ్వలేదనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాను.

బినామీ ఇసుక కాంట్రాక్టర్ల ద్వారా పెద్దమొత్తంలో సొమ్ములు తీసుకొని గ్రామాల్లో పంచుతానని చెప్పి గిరిజనులకు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతూ ఉండటంతో ఈ కమిటీలో అతని కుటింబీకులను పదవినుండి తొలగించేందుకు ఇప్పటికే అక్కడ సన్నాహాలు మొదలైయ్యాయి.అలాంటి వారు దెయ్యాలు వేదాలు వళ్లించినట్లుగా మీడియాలో కథనాలను తప్పుబట్టే ప్రయత్నాలు చేయడం నిజంగా విచారకరమే.నాయకులమనే తెలివితో ఎకరాలకొద్ది భూములను ఆక్రమించుకొనే వారు కూడా అవినీతి అధికారులకు వంతపాడే పాత్రలను పోషించడం విడ్డూరంగానే ఉంది. మరోవ్యక్తి ఉన్న చిన్న వృత్తిని అడ్డుపెట్టుకొని జిల్లా కేంద్రంలోని ఓ స్థాయి అధికారిఅండ ఉందనే పేరుతో ప్రభుత్వభూములను దారాదత్తంచేసే పనిలో ఉన్నాడు.తాజాగా విధులను గాలికి వదిలి ఇసుకర్యాంపుల పేరుతో హడివిడిచేస్తూ వాటికి సంబందించిన సొసైటీల్లో లోపాలకు సంబందించిన వార్తలు వస్తుండటంతో అక్కసుతో అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. భూదందాల్లో కీలకంగా ఉంటూ 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేసే సదరు ఉద్యోగి భవిష్యత్‌ను అంచనావేయకుండా అతిగా ప్రవర్తించడం గమనార్హం. సంఘాలు మీడియాకు వ్యతిరేకంగా చేసిన ప్రకటనలు ఈ రెవెన్యూ ఉద్యోగినే మీడియాకు, షోషల్‌మీడీయాలో ప్రసారంచేసేలా పోస్టులు పెట్టడం చూస్తే రెవెన్యూశాఖలో ఎంత క్రమశిక్షణ ఉందో అర్ధంచేసుకోవచ్చు.

### అవినీతికింగ్ చీప్‌ట్రిక్స్

తమ శాఖపై వస్తున్న ఆరోపణలుపై ధైర్యంగా వివరణ ఇచ్చుకోలేని దుస్థితిలో ఉన్న డిసిఓ కార్యాలయంలోని అవినీతికింగ్ వాటినుండి తప్పించుకునేందుకు వెరెవరినో బకరాలను చేసే ప్రయత్నం చేయడం సరికొత్త వివాదాలకు తెరలేపడమే అవుతోంది. తనకు మద్దతుగా మాట్లాడాలంటూ ఆయన అవినీతి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న వ్యక్తులనే ఎన్నుకోవడం అయన సహజనైజాన్ని ప్రస్పుటం చేస్తోంది.నిజంగా వార్తలో వచ్చిన కథనంవల్ల ఆదివాసీలకు ఇబ్బంది వచ్చినా,వాస్తవాలు లేకపోయినా సదరు అవినీతి కింగే మీడియాకు వాస్తవాన్ని వివరిస్తూ అవాస్తవాలను ఖండించేఅవకాశాలు ఉన్నాయి.కానీ అలా ఆయన ఎందుకు చేయలేకపోతున్నారనేది ఆయనకే తెలుసు. ఏజెన్సీలోని ఏటూర్‌నాగారం, వెంకటాపురం, వాజేడు మండలాల్లో ఉన్న అనేక సొసైటీలో మెజారిటీ సొసైటీలు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసారనేది విజిలెన్స్ అధికారులు రికార్డులు పరిశీలిస్తే అర్ధంఅవుతోంది. అందకే ప్రసుత్తం వస్తున్న వాటిపై వివరణ ఇచ్చే ప్రయత్నాలు చేసినా మరిన్ని తప్పిదాలు బహిర్గతం అయ్యే అవకాశాలు ఉంటాయనే వాస్తవిక పరిస్థితులు తెలిసే అవినీతికింగ్ తాను వివరణ ఇచ్చే ప్రయత్నాలు చేయక నేతలను అవినీతి ఉద్యోగిని మీడియాపైకి ఉసిగొల్పెప్రయత్నాలు చేస్తున్నారు.పాపాం ఈ విషయం తెలియక ఆ ఇద్దరూ తమవంతుపాత్రను పోషించారు.

### గోపాలపురం జక్షన్‌గుట్టు వెలుగులోకి వస్తే

మీడియాకు వ్యతిరేకంగా రాజకీయాలు చేసే ప్రయత్నాలు చేస్తున్న అవినీతికింగ్ హన్మకొండ సమీపంలోని గోపాలపురం జక్షన్‌వద్ద చేసిన కార్యక్రమాలు వెలుగుచూస్తే ఆయన నిజస్వరూపం ప్రపంచానికి తెలుస్తోంది.ఆ జంక్షన్ కేంద్రంగా సాగిన కలెక్షన్ల వ్యవహారాలకు సంబందించిన ఆధారాలు బహిర్గతం ఐతే ప్రస్తుతం ఆయనకు మద్దతు ఇస్తున్న వారు ఏమని సమాదానం చెప్పగలుగుతారు.ఓవైపు వెంకటాపురం మండలంలోని రామచంద్రాపురంలో రెవెన్యూఉద్యోగికి సంబందించి ఇసుక సొసైటీ నిబందనలకు విరుద్ధంగా ఉందనే ఆరోపణ వస్తుంటే దానికి వివరణ ఇవ్వకుండా నేతలు అవినీతి పరులను వాడకొని బైటపడే కుయుక్తులవల్ల ఎలాంటి ఉపయోగంఉండదనే విషయాన్ని సదరు అవినీతి అధికారి గ్రహిస్తే మంచింది.ఐనా వివాదాల సొసైటీని రద్దుచేసి నిబందనల ప్రకారం మళ్ళీ చేసేలా చర్యలు తీసుకుంటే ఇంతగొడవ ఉండదనే విషయాన్నికూడా ఆ అధికారి గ్రహించకపోవడం భారీగా ముట్టిన ముడుపులే కారణంఅనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.

## బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ఉద్యోగాల కొరకు ధరఖాస్తు చేసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

ఇతర దేశాలలోని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగాల కొరకు ఆసక్తి ఉన్న బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి రామకృష్ణ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ హైద్రాబాద్‌లోనే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ద్వారా జపాన్, యూరప్, గల్ఫ్ వంటి దేశాలలో నర్సింగ్ కేర్‌టేకర్ వంటి ఉద్యోగాలలో తగిన అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెలాఖరు లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కొరకు సెల్ నెం. 91007 98204, 99088 30438ను సంప్రదించాలన్నారు.

## సైన్స్ ఫేయిర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

ఈ నెల 25,26 తేదీలలో జిల్లా కేంద్రంలో సాంఘీక సంక్షేమ బాలికల



గురుకుల పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో గీతాంజలి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అందుకు సోమవారం పాఠశాల ఆవరణలో యజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు ప్రతిభ కనబర్చి బహుమతులు పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరక్టర్ కె. రామకృష్ణ అభినందించి ఇలాంటి విజయాలు మరెన్నో పొంది పాఠశాలకు మంచి గుర్తింపు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు జ్యోతిరావు పూలె

*మరిపెడ, నవంబర్ 28, ప్రభాతవార్త:*

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్త్వవేత్త, నవయుగ



వైతాళికుడు మహాత్మ జ్యోతిరావుపూలె అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలె 131వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు ఆశాదీపం జ్యోతిరావు పూలె అని కొనియాడారు. 1858 సం॥లో వితంతు మహిళలకు, అనాధ శిశువులకు సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత పూలేదేనన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, విజయ్, వినయ్, వెంకటేష్, రాజు, రమేష్, మహేందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీలపై జరిగే హింసని వ్యతిరేకించాలి

*మహబూబాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలో స్త్రీలపై హింస నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా సోమవారం తహశీల్దారు కార్యాలయం నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు సఖీ కేంద్రం ఆధ్వర్యంలో స్త్రీలపై జరిగే హింని వ్యతిరేకించే దిశగా కొవ్వత్తులతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా జెడ్పీ సిఈవో రమాదేవి, డిడబ్ల్యువో నర్మద, సిడిపిఓస్, సఖి సిబ్బంది, సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ నాగవాణి, ఐసిపిఎస్ సభ్యులు, చైల్డ్‌లైన్ టీం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించని అధికారిపై చర్యలు తీసుకోవాలి

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని రాంపురం గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి అహ్వానించి ప్రోటోకాల్ పాటించకుండా అగౌరవ పరిచిన సొసైటి సిఈఓ వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంకను వినతి పత్రంలో కోరినట్లు రాంపురం సర్పంచ్ గుగులోత్ తారాబాయి తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించి వివరించినట్లు ఆమె పెర్కోన్నారు. ఈనెల23న గ్రామంలో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి స ంఘం ఆద్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని, ఈసందర్భంగా ప్రారంభ కార్యక్రమంలో తనతో కొబ్బరికాయ కొట్టించకుండా గిరిజన మహిళైన నన్ను ప్రజాప్రతినిధులు, అధికారుల ముందు అవమానపరిచారని తప్పక తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఫిర్యాదులో కోరినట్లు ఆమె తెలిపారు.

## రైతుహక్కుల సాధనసమితి మండల అధ్యక్షులుగా ధరావత్ సక్రు

*గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:*

తెలంగాణ రైతుహక్కుల సాధన సమితి మండల అద్యక్షులుగా శేరిపురం గ్రామానికి చెందిన ధరావత్ సక్రును ఏకగ్రీవంగా ఎంపిక చేయడం



జరిగిందని తెల ంగాణ రైతుహక్కుల సాధనసమితి జిల్లా అద్యక్షులు సూత్రపు రాజుయాదవ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సాధన సమితి మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని నియామక పత్రాన్ని సక్రుకు అందజేశారు. ఈసందర్బంగా జిల్లా అద్యక్షులు రాజు మాట్లాడుతు సంఘం రాష్ట్రకమిటి ఆదేశాల మేరకు మండల అద్యక్షులుగా సక్రును నియమించడం జరిగిందని తెలిపారు. ఆరుగాలం రైతుపండించిన పంటలను గిట్టుబాటు ధరలను కల్పించి ప్రతిగింజను కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రెడ్డిమల్ల ఉమేష్‌గౌడ్, నరసింహ, వెంకటేష్‌నాయక్, కళ్యాణ్‌నాయక్, లచ్చునాయక్, నాగభూషణం, రాములు, మంగిలాల్, తదితరులున్నారు.






## నేరాలు-దారుణాలు

## కామన్ విద్యావి దానం కోసం ఉద్యమించాలి

### ఏఐకెయంఎస్ రాష్ట్రప్రదాన కార్యదర్శి మండల వెంకన్న

*బయ్యారం నవంబరు 28ప్రభాతవార్త:*

దేశంలో రాష్ట్రంలో కామన్ విద్యా విదానం కోసం విద్యార్దులు ఉద్యమించాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మండల వెంకన్న విద్యార్దులను కోరారు.పిడియస్‌యు జిల్లా 3వ మహాసభ మండల కేంద్రంలోని కోదండరాం ఫంక్షన్ హాల్‌లో జిల్లా కన్వీనర్ దేవేందర్ తొట్టి హరీష్‌ల అద్వర్యంలో సోమవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అథిదిగా వచ్చిన మండల వెంకన్న మాట్లాడుతూ 48ఏండ్లుగా విద్యార్దుల నాణ్యమైన హక్కులు డిమాండ్ల సాదనకోసం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్య అందరికి అందాలని ఉచితమైన నాణ్యతతోకూడిన శాస్త్రీయమైన విద్య కామన్ విద్యావిదానం కోసం పోరాడుతూనే ఉన్నారని అన్నారు.వాటిని అమలు చెయ్యడంలో ప్రభుత్వాలు విపలమవుతున్నాయని అరోపించాడు. విద్యార్దులు తమ సమస్యల పరిష్కారంకోసం నడుబించి ఉద్యమించాలన్నారు.ఇంకా ఈమహాసభలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్,ఎన్‌డి జిల్లాకార్యదర్శి బండారి ఐలయ్య,ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శిహెచ్ లింగ్య,ఎన్‌డి మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు,, లోకేష్,బిక్షపతి,దిలీప్,అఖిల్,శ్యామలత,స్వర్ణ,ప్రమీల,దేవిశ్రీ,అనుష,పూజిత, అరుణ,సాయికుమార్,సూరి,ప్రశాంత్ తదితరలు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి రైతు మృతి

*ఐనవోలు,ప్రభాతవార్త*

పురుగుల మందు సేవించి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని వనమాలకనపర్తి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై గుగులోతు వెంకన్న,స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం వనమాలకనపర్తి గ్రామానికి చెందిన పోతు రాజు(40)తనకున్న ఆరు ఎకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నాడు.సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్దాపానికి గురై బుధవారం తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.దీంతో ఆయనను ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.మృతుడి భార్య పోతు సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు,కూతురు ఉన్నారు.

## షర్మిల కబర్దార్

### టిఆర్ఎస్ నాయకురాలు దార్ల రమాదేవి

*నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త*

వైఎస్ఆర్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి కేసిఆర్ స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని షర్మిల బేషరతుగా ఎమ్మెల్యే పెద్దికి క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు, మున్సిపల్ కౌన్సిలర్ దార్ల రమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్ర పాదయాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం నర్సంపేటలో ఎమ్మెల్యే దంపతులపై చేసిన వాఖ్యలు సరికావని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ముఖ్యమంత్రి కేసిఆర్‌కు వెన్నుదన్నుగా ఉండి రాష్ట్రాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుడు అన్నారు. ఎలాంటి చరిత్రలేని నీవు ఎమ్మెల్యే పెద్దిని విమర్శించడం సరికాదన్నారు. అవినీతి నేర చరిత్ర కలిగిన నీవు... నీ అన్న... నీ తండ్రి వేల కోట్లు సంపాదించారని అధికారమే దాహంతో తెలంగాణలో తిరుగుతున్న నీవు ఒక టూరిస్టుగా మాత్రమే వచ్చిపోవాలే తప్పా ఇక్కడి ఉద్యమకారులను కించపరిస్తే సహించేది లేదన్నారు. ఇక్కడి బయ్యారం ఉక్కు గనులపై కన్నేసిన నీ భర్త అనిల్‌ను సాగనంపిన విధంగానే నిన్ను కూడా ఇక్కడి నుండి తరిమికొడుతామన్నారు. ప్రజా సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇలాంటి రాజకీయ, వ్యక్తిగత ఆరోపణలు చేస్తే మరోసారి ఇటువైపు రానివ్వకుండా తరిమికొడుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వైఎస్ షర్మిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లు బానాల ఇందిరా, రామస్వామి శ్రీదేవి, నాగిశెట్టి పద్మ, గందె శ్రీలత, మహిళా నాయకురాల్లు నాయిని సునిత, పాల్గొన్నారు.






## జాతీయ ఉపాధిహామి పథకంపై సమావేశం

*పర్వతగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త*



పర్వతగిరి గ్రామపంచాయతీలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం రాభోయే సంవత్సరం 2023-24 వ సంవత్సరానికి సంబంధించిన ఉపాధిహామి పనులు గుర్తించి పనులను తెలియజేశారు. ముగింపు గ్రామ సభ పర్వతగిరి గ్రామపంచాయతీలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు రాజారావు, డీఏఎల్‌పీవో మహేంద్ర, ఏపీవో సుశీల్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు

*రాయపర్తి, నవంబర్ 28, ప్రభాతవార్త*



మహాత్మ జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం మండల అద్యఒఉలు అయిత రామ్‌చందర్, ముదిరాజ్ మత్స్యాఆకరుల సంఘం మండల అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ గొర్ల మేకల పెంపకం దారుల సంఘం మండల సహాయ కార్యదర్శి చందు రాముయాదవ్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహిత ఐత మల్లేష్,, టీఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల వెంకట సాయిలు పూలమాల వేసి ఘనంగా బాలుడు నివాళ్లు అర్పించారు. చిర్ర ఎల్లయ్య, అయిత సంపత్, రెడ్డి సంఘం మండల నాయకులు పెంతల సంతోష్‌రెడ్డి, తీన్మార్ మల్లన్న మండల అధ్యక్షుడు గాడిపెల్లి యాకన్న, బిక్షపతి, గారే, కుమారస్వామి, అయిత ఎల్లయ్య పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*

రాయపర్తి మండలంలోని తీర్మాలయాపల్లి గ్రామానికి చెందిన వనపాక నర్సింహరాములు ఇటీవల అనారోగ్యంతో మరణింగా చిన్ననాటి మిత్రులు 1983- 84 బ్యాచ్ స్నేహితులు మిత్రుడి కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సర్పంచ్ గజావెల్లి అనంతప్రసాద్, మాజీ సర్పంచ్ వాసపాక కుమారస్వామి, పూర్వ విద్యార్థులు కత్తి రవీందర్, ఎర్ర ప్రేమరాజ్, జీ.ఎల్లయ్య, ఎన్.భాస్కర్, కుమారస్వామి, ఏ. శ్రీనివాస్, దుబ్బాక రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## రాయపర్తి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

*రాయపర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త*



మండలంలోని స్థానిక పోలీస్టేషన్‌కు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ పెండింగ్ ఫైల్స్, రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరును ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వాహణలో పోలీసులు క్రమశిక్షణతో కలిగి ఉండాలన్నారు. శాంతి భద్రతల పరిరణకై కృషి చేయాలన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండలాన్ని నేర రహిత మండలంగా తీర్చిదిద్దాలని, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి శాంతి, భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆనందంగా తీర్చిదిద్దన ఎస్ఐ బండారి రాజును ఏసీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## తెలంగాణ జట్టుకు సింగరేణి క్రీడాకారుడు ప్రాతినిధ్యం

### బాడీ బిల్డర్‌కు ఘన సన్మానం

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

భూపాపలల్లి ఏరియాకు చెందిన సింగరేణి క్రీడాకారుడు సుంకరి శ్రీనివాసరెడ్డి జాతీయ బాడీ బిల్డింగ్ పోటీలకు తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 26,27 తేదీలలో జరిగిన తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలలో భూపాలపల్లికి చెందిన సుంకరి శ్రీనివాసరెడ్డి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి మిస్టర్ తెలంగాణగా నిలిచాడు. డిసెంబర్ 21,22 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని లుదియానాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావటంతో పాటు తెలంగాణ జట్టుకు సారద్యం వహించనున్నారు. మిస్టర్ తెలంగాణగా నిలిచిన శ్రీనివాసరెడ్డి భూపాలపల్లి పట్టణంలో జీఎంఆర్ఎం ట్రస్టు సహకారంతో జాతీయ జట్టు పోటీలకు ఎంపికయ్యాడు. కాగా ఈ సందర్భంగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షు రాలు గండ్ర జ్యోతి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతమ్‌రెడ్డిలు శ్రీనివాసరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో జ్యోతి రావు పూలే 132వర్ధంతి

### జిల్లా అధ్యక్షుడు ల్యాదాల్ల శరత్

*మామునూర్ నవంబర్ 28ప్రభాతవార్త:*

ఖిలా వరంగల్ మండలం శివనగర్ లోని జిల్లా కార్యలయంలో జ్యోతి రావు పూలే 132వర్ధంతిని ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నాయకులు పూలే విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ల్యాదాల్ల శరత్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే కులం పేరుతో తరాతరాలుగా అణచివేతకు గురైనా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్తైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనను కృషి చేసిన మహనీయుడని అతను భారత దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానికం కోసం పేద అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడడంతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడని మహిళలకు విద్యను అందించాలని తన బార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారబించారని కొనియాడారు పూలే అశయ సాధనకు పాటుపడడమే ఆయనకు మనము ఇచ్చే ఘనమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రీరామ్ సురేందర్ సందీప్ చందన మనోజ్ తదాతరులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతీరావు పూలే వర్ధంతి వేడుకలు

*పోచమ్మమైదాన్, నవంబర్ 28, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జీటీఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ దుర్గం రవి, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి ప్రకాష్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జ వెంకటేశం ఆధ్వర్యంలో సొమవారం జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు.

## మహిళల ఆర్థిక పురోగతికి స్వయం ఉపాధి మార్గాలు అభినందనీయం

*పర్వతగిరి, నవంబర్ 28, ప్రభాతవార్త*



నిరుపేద మహిళలు ఆర్థిక ప్రగతి సాధించుటకు స్వయం ఉపాధి మార్గాలు అభినందనీయమని వరంగల్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పి డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ సహకారంతో డైరెక్టర్ సిస్టర్ రెజీనా చిన్నప్పతో కలిసి పర్వతగిరిలోని నిరుపేద కుటుంబానికి చెందిన నూనె స్వప్న దుకాణం కొట్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు ఆరి ధకంగా బలంగా లేకపోవడం వలన కుటుంబ పోషణ, పిల్లల సంరక్షణ అనేది ఒక సమస్యగా మారింది ఈ విషయంలో తన పేదరికం గుర్తించి ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ముందుకు వచ్చిన తగిన ఆర్థిక సహాయం చేయడం వలన ఈ రోజు తాను స్వయంగా ఒక దుకాణం కొట్టును వ్యాపార మార్గంగా ఎంచుకొని దాని ద్వారా కుటుంబాన్ని పోషించుకొనుటకు తగిన వెసులుబాటు దొరికిందని ఈ సందర్భంగా నిరుపేద మహిళలకు సహాయం అందించి సంస్థ సేవలు అభినందనీయమన్నారు. ప్రాజెక్టు ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ఎం.రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీను పాల్గొన్నారు.

## రైతులకు నూతన పరిజ్ఞానంను కల్పించాలి

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*



రైతు వేదిక సమావేశాలు నిర్వహించి రైతులకు నూతన పరిజ్ఞానంను కల్పించాలని జిల్లా రైతు బందు కో ఆర్డినేటర్ హింగే మహేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ గ్రామాలలోని రైతు వేదికలలో రైతు బందు సభ్యులకు సముచిత గౌరవం కల్పించే విధంగా కృషి చేయటం జరుగుతుందని, రైతుల సమస్యలను తెలుసుకొని పరిష్కరించుటకు సిద్దంగా ఉన్నామన్నారు. జిల్లాలోని రైతు బందు సమితిలో 24 మందికి గాను 12 మంది సభ్యులు మాత్రమే ఉన్నారని, త్వరలో పూర్తిసాయి కమిటీని విస్తరించుటకు జిల్లా ఇంచార్జ్ మంత్రి, భూపాలపల్లి ఎంఎల్ఎలకు జాబితాను సమర్పించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు, మండల కో ఆర్డినేటర్ ఎం భార్గవ్ పాల్గొన్నారు.

## ఈనెల 30న టీఎన్‌జీవో భవన ప్రారంభోత్సవం

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన టిఎన్‌జివో భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఈనెల 30న ఉంటుందని జిల్లా అద్యక్షుడు బూరుగు రవికుమార్ తెలిపారు. టిఎన్‌జివో భవన ప్రారంభోత్సవ కార్యక్రమంకు కేంద్ర సంఘం అద్యక్షుడు మామిళ్ల రాజేందర్, ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారి, ఎంపి పి దయాకర్, కారం రవీందర్‌రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, రాయకంటి ప్రతాప్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, కౌన్సిలర్ బద్ది సమ్మయ్యలు హాజరు కానున్నట్లు తెలిపారు. కాగా సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాను కలసి ఆహ్వాన పత్రికను అందజేసి హాజరు కావాలని కోరారు. అదే విధంగా జిల్లాకు చెందిన పలు శాఖలకు చెందిన అధికారులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రసిడెంట్ కోలా రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకుళుతుంది

## ప్రభుత్వ చీఫ్ విప్

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు, జ్యోతిరావ్ గోవిందరావ్‌పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సేవలను కొనియాడారు. యూనివర్సిటిలో దూరవిద్య కేంద్రం వద్ద గల పూలే విగ్రహానికి విద్యార్థులతో కలిసి ఆయన పూలమాల నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మజ్యోతిరావుపూలే ఆలోచన స్పూర్తితో తెలంగాణ రాష్ట్ర విద్యా విధానం కొనసాగుతుందని, రాష్ట్రం ఏర్పడే నాటికి 19 బీసీ గురుకులాలు ఉండగా సాధించుకున్న రాష్ట్రంలో పలు దశలుగా నేటికి 310 బీసీ గురుకులాలు తెలంగాణలో స్థాపించుకొని నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నామని చీఫ్‌విప్ అన్నారు. బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో విశేష కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, యువజన నాయకులు బొల్లికొండ వీరేందర్, టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్‌చంద్ర, సీనియర్ నాయకులు, పాలమకుల కొమురయ్య, యూనివర్సిటి అద్యక్షులు బైరపాక ప్రశాంత్ జిల్లా కోఆర్డినేటర్లు అరూరి రంజిత్, కుమార్, సీనియర్ నాయకులు కలకోట్ల తసుమన్, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్‌కుమార్, దగ్గుల వినోద్, వీరగాని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....





సామాజిక విప్లవోద్యమ పితామహుడు బడుగుల బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావుపూలే అని జిల్లా ఎస్.సి. డిపార్టుమెంట్ చైర్మన్, డా. పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకువివక్షతలకు గురైన బడుగు బలహీణ వర్గాలతో ఆత్మస్థారం కల్పించి, వారి హక్కుల కోసం, పోరాడి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపేలే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంపత్‌యాదవ్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వైభాస్కర్, నల్ల సత్యనారయణ, ఇప్ప శ్రీకాంత్, నసీర్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బొత సారంగం తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో....భారతదేశ మొట్టమొదటి సామాజిక సంఘ సంస్కర్తగా సామాజిన సమస్యలపై ఉద్యమించిన వ్యక్తి మహాత్మజ్యోతిబాపూలే అని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ జి. హనుమంతు కొనియాడారు. బీసీ బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో 132వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ప్రొఫేసర్ హనుమంతు మాట్లాడుతూకులవ్యవస్థ అంటరానితనం పైన బాల్యవివాహాలు వితంతు పునర్ వివాహాలు స్త్రీ హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు.

# తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసిఆర్ దీక్షా దివాస్ ఒక చారిత్రాత్మక ఘట్టం

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మలిదశ తెలంగాణ ఉద్యమ ఘట్టంలో కేసిఆర్ చేపట్టిన దీక్షా దివాస్ ఉద్యమ గతిని మలుపు తిప్పిందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హన్మకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పార్లమెంటు సభ్యులు పసునూరి దయాకర్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నవంబర్ 29 ఉద్యమ ఉధృత గతిని మార్చినదని ఆయన అన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారని వారందరినీ చూసి కేసిఆర్ చలించి దయచేసి అట్లాంటి నిర్ణయాలను తీసుకోవద్దని విజ్ఞప్తి చేసి తానే స్వయంగా కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో అమరణ నిరాహార దీక్షకు వెళ్లడం జరిగిందని ఆనాడు ఆంధ్ర పాకులు ఆయన దీక్షను భగ్నం చేసి హాస్పిటల్‌కు తరలించినప్పటికి ఉక్కు సంకల్పంతో మొక్కవోని దీక్షతో దవాఖానలో కూడా దీక్షను కొనసాగించిన విషయం మనందరికి తెలుసన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 29న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో విద్యార్థి ఉద్యమకారులు, ఉద్యమకారులతో కలిసి కాళోజి జంక్షన్ వద్ద దీక్షా దివాస్ శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి స్మృతులను గుర్తు చేసుకోవడం జరుగుతుందని, కానీ ఈ సారి ప్రత్యేకంగా దీక్షా దివాస్ పేరిట 11 రోజుల పాటు ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటు ఉత్సవాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ తెరాస పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, తెరాస నియోజకవర్గ కోఆర్డినేటర్లు జనార్ధన్‌గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అసమానతల మధ్య ప్రజాస్వామ్యంమనుగడ ప్రశ్నార్థకం

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు28 ప్రభాతవార్త :

అసమానతల మధ్య ప్రజాస్వామ్యం మనుగడ ప్రశ్నార్థకం అని విశ్రాంత పొలిటికల్ సైన్స్ ఆచార్యులు, పూర్వపు ఉస్మానియా యూనివర్సిటీ సోషల్‌సైన్స్ డీన్ ఆచార్య కె.శ్రీనివాసులు అన్నారు. సభ ప్రారంభంలో డాక్టర్ బాలగోపాల్‌చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కేయూ వీసీ ఆచార్యటి.రమేష్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో 12వ డాక్టర్ కె.బాలగోపాల్ స్మారక ఉపన్యాస కార్యక్రమంలో స్మారక ఉపన్యాసం నేషనలిజం అండ్ ది క్వశ్చన్ ఆఫ్ రైట్స్: సమ్ థియారిటికల్ రిఫ్లెక్షన్స్ చేస్తూ విద్యార్థులు ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలో ఎక్కడ లేని జాతీయ ఉద్యమం అని వివిధ సమూహాల మధ్య ఉన్నదన్నారు. భారత ప్రజాస్వామ్యంపై మన జాతీయ నాయకుల ఊహలు ఒక్కరివి ఒక్కొక్కటిగా ఉన్నాయని, అందులో హిందుత్వం ఒకటి అన్నారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య ఆదిపత్య ధోరణి సరికాదన్నారు. ఆచార్య జి.హరగోపాల్ మాట్లాడుతూ వ్యాపార దృష్టిలో రచనలు, పుస్తకాలు వస్తున్నాయన్నారు. సమాజం చర్చించుకునే సంబంధత పుసనతకాలు రావాలన్నారు. నిరంతర చర్చ ద్వారా చైతన్యం సాధ్యం అన్నారు. నేటితరంలోపుస్తకాల పటనాసక్తి తగ్గిందన్నారు. ఆచార్య వివిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ బాలగోపాల్‌కు కేయూ,వరంగల్‌కు సంబంధం ఉందన్నారు. వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ గొప్ప పరిశోధకుడు, నేటి యువతకు ఆదర్శప్రాయుడు డాక్టర్ బాలగోపాల్ అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావుతోకలిసి ఆచార్య శ్రీనివాసులుని సన్మానించారు. కార్యక్రమంలో ఆచార్య కె.మురళి మనోహర్, డాక్టర్ బాలగోపాల్ సతీమణి వసంతలక్ష్మీ, బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# మహిళలు స్వయం సమృద్ధితో ఆర్థికంగా ఎదగాలి: చీఫ్‌విప్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

మహిళలు స్వయం సమృద్ధితో ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. టిఎల్ఎఫ్ స్త్రీ శక్తి పట్టణ పరస్పర సహాయక సహకార సమైక్య 10వ వార్షికోత్సవం సందర్భంగా చీఫ్ విప్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళా గ్రూప్ సభ్యులు అందరు ఆర్థికంగా ఎదగాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ శాఖ మాత్యులు తారక రామారావు ఎన్నో పథకాలని ప్రవేశపెట్టారని ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా బలపడడానికి శ్రీనిధి ద్వారా వారికి వ్యాపార యూనిట్లు పెట్టుకునేందుకు మెప్మా ఉద్యోగులు వీరికి అన్ని విధాలా సహకరించాలని వివిధ వస్తువుల తయారి, జనరిక్ మెడిక్ షాప్స్, సోలార్ యూనిట్స్ ఏర్పాటు చేసే విధంగా వారిని ప్రోత్సహించాలని వారికి ప్రత్యేక తరగతులు శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నం మధు, అశోక్‌యాదవ్, శ్రీమాన్ సోదా కిరణ్, గుంటి శ్రీను, విద్యాసాగర్, సతీష్, సుగుణాకర్‌రెడ్డి, మెప్మా పీడీ భద్రినాయక్, రజితరాణి, ప్రవీణ్, సునిల్, మానస, శ్రీనిధి, మేనేజర్ శ్రీవిద్య, టిఎల్ఎఫ్‌లు వివిధ డివిజన్ల ఆర్పిలు ఓబీలు పాల్గొన్నారు.

# ధర్మమే గెలిచింది

శాయంపేట, నవంబరు28 ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండ సంజయ్ ఈ రాక్షస పాల అంతానికి మొదలు పెట్టిన ఐదవ విడత ప్రజాసంగ్రామ యాత్ర సోమవారం మొదలు కానున్న నేపథ్యంలో బీజేపీ పార్టీకి జనంలో పెరుగుతున్న ఆదరణను, నమ్మకాన్ని చూసి సీఎంకు దడపుట్టిందని రాయరాకుల మొగిలి విమర్శించారు. సోమవారం జరిగే బహిరంగ సభకు అనుమతి లేదని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ను అరెస్టుచేయడంతో ఈవిషయమై కోర్టుకువెళ్లగా హైకోర్టుసానుకూలంగాస్పందించి యాత్ర మొద౹లుపె ట్టుకో వచ్చుఅనే తీర్పు ముఖ్యమంత్రికి చెంప పెట్టయ్యిందని, కోర్టునుంచి అనుమతి రాగానే నిర్మల్‌లోని అరెల్లి పోచమ్మ దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి పాదయాత్ర కొనసాగించడం జరిగిందన్నారు.




# ఆర్ట్స్ కళాశాలలో పూలేవర్ధంతి

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు28 ప్రభాతవార్త :

సమాజంలో సామాజిక సమానత్వానికి జ్యోతిరావు పూలే నిరంతరం పాటుపడ్డాడని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు అన్నారు. సోమవారం జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సందర్భంగా బీసీ బహుజన విద్యార్థి ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆచార్య హనుమంతు మాట్లాడుతూ సమాజంలో ప్రతీ వ్యకినత చదువుకోవడానికి అవకాశం ఏర్పడిందంటే అది పూలే చేసిన కృషి అనికొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల చిర్రా రాజు, హరికుమార్, శేషు,దాస్, సదానందం, జేపీ, కొమురయ్య, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట సివిల్ కోర్టు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం

**టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**

*నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని నర్సంపేట సివిల్ కోర్టు నూతన భవనం నిర్మాణంలో నాణ్యత లోపం జరిగిందని ఏఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దొంతి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం సివిల్ కోర్టును కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. నర్సంపేట సివిల్ కోర్టు నూతన భవనాన్ని పరిశీలించి అనంతరం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతిలు మాట్లాడుతూ సుమారు నాలుగు కోట్ల రూపాయలతో 2020 జూన్ 27న ప్రారంభించిన నర్సంపేట సివిల్ కోర్టు ప్రారంభించుకొని రెండుళ్లు పూర్తయినప్పటికి కాంట్రాక్టర్ల నాణ్యత పాటించకుండా భవన నిర్మాణం చేయడంతో ఇటీవల కురిసిన తేలికపాటి వర్షానికి భవనం కురవడం జరుగుతుందని అదేవిధంగా భవనం మొత్తం పగుళ్ల రావడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రోద్భలంలో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో భవన నిర్మాణం చేపట్టాలని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సంబంధిత కాంట్రాక్టర్‌పై విచారణ జరిపించి వారి లైసెన్సులను రద్దు చేసే విధంగా చర్యలు లేకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. నర్సంపేటలో జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించడం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కోట్ల రూపాయలతో భవన నిర్మాణాలు చేపట్టినప్పటికి అది మీ కమీషన్ల కోసమే నిర్మిస్తున్నట్లు ఉందని నర్సంపేట కోర్టు భవన నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం జరిగినప్పటికి స్థానిక ఏఇ, డీఈపై ఇప్పటి వరుకు చర్యలు ఎందుకు చేపట్టలేదని చెప్పాలని వెంటనే ఎఇ, డిఇ సంబందిత కాంట్రాక్టర్లపై చర్యలు చేపట్టి లైసెన్స్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, నర్సంపేట పట్టణ ఓబీసీ అధ్యక్షులు పోతరబోయిన చంద్రమౌళి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ములుక మనీష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలి

*నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త*




నర్సంపేట మున్సిపల్ ఉద్యోగ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న కమీషనర్ వెంకటస్వామిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ సమావేశం గుజ్జుల ఉమా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటస్వామి గత ఐదు నెలల క్రితం నర్సంపేటకు వచ్చిన రోజు నుండి మున్సిపాలిటిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల నుండి మేనేజర్ క్యాడర్ వరకు కమీషనర్ వేధింపులు అన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుంటే పారిశుద్ధ్య కార్మికునిపై చేయి చేసుకోవడం జరిగింది ఇదేం పద్ధతిని ప్రశ్నించిన తోటి ఉద్యోగులను వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఆ ఉద్యోగిని ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. కార్మికులు రోజు పనికి వెళుతున్న క్రమంలో హాజరు సమయంలో గంటల కద్దీ మీటింగ్‌లు పెట్టి ఒక్కొక్క కార్మికుల్ని వ్యక్తి గతంగా బనాయించేటువంటి పద్ధతుల్లో మాట్లాడడం జరుగుతుందని దాని వలన కార్మికులు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మొన్న శనివారం రోజున కార్మికులను మీటింగు ఉందని మధ్యాహ్నం మున్సిపాలిటికి పిలిపించి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కూర్చోబెట్టి ఐదు తర్వాత మీటింగ్ పెట్టి నాకు కేటీఆర్ దగ్గర కేటీఆర్ పిఎసిఎస్‌ను దోస్తు నేను చెప్పినట్టు మీరు వినకపోతే మీ సంగతి చూస్తానని మీరు పర్మినెంట్ ఉద్యోగులు కారని కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఏ వాళ్లని గుర్తుపెట్టుకుంటే మంచిదని బెదిరింపులకు గురి చేస్తూ మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుజ్జుల ఉమా, అనంతగిరి రవి, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, మండల అశోక్, గుజ్జుల వెంకన్న, నాయకులు జగన్నాథం, కార్తిక్, ఎండి ఫారిదా, కలకోటి అనిల్, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఉదయగిరి నాగమణి లక్ష్మినర్సింహారాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అణగారిని ప్రజలకు చదివే ఆయుధాన్ని అందించిన మహాత్మజ్యోతిరావుపూలే

*నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త*



అణగారిన ప్రజలకు చదివే ఆయుధాన్ని అందించిన గొప్ప వ్యక్తి మహాత్మజ్యోతిరావుపూలే అని ఎంఎస్‌పి పార్టీ అంబేద్కర్ నగర్ అధ్యక్షులు మునిగే యాకోబు అన్నారు. స్థానిక నర్సంపేట టౌన్ అంబేద్కర్ నగర్‌లో సోమవారం రోజున మహాత్మజ్యోతిరావుపూలే 130వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేల్పుగొండ రాజు, జనగా రమేష్, బాబు, రాజుయాదవ్, దామెర సుధాకర్, గుగ్గిళ్ల రాజశేఖర్, శ్రీనివాస్‌చారి, అనిత, సరోజన, లావణ్య, రమాదేవి, స్వప్న, నిర్మల, సుగుణ విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలే ఉద్రిక్తతకు కారణం

*నర్సంపేట, నవంబర్ 28, ప్రభాతవార్త*

వైఎస్‌ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రజాసంఖల్పయాత్ర నర్సంపేటలో ఆదివారం చేపట్టిన కార్యక్రమంలో ఎ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేయడం వల్లనే సోమ వారం చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. పాదయాత్ర రాజకీయపరమైన అంశాలతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను విమర్శించాల్సిన షర్మిల ఎమ్మెల్యే దంపతులపై వ్యక్తిగత దూషణలు చేస్తూ ఇక్కడ ఇద్దరు ఎమ్మెల్యేలు అని, ఎమ్మెల్యే పెద్ది ట్రాక్టర్ డ్రైవర్‌గా, ఇన్సు రెన్స్ ఏజెంట్‌గా పనిచేసి కోట్లకు పడగెత్తారని విమర్శించారు. ఎలాంటి భూ అక్రమణలకు తావివ్వకుండా తన ప్రమేయం లేకున్నప్పటికి షర్మిల ఎమ్మెల్యేపై భూ సెటిల్‌మెంట్లు చేస్తూ వేలకోట్లు సంపాదించాడంటూ అనుచిత వాఖ్యలు చేయడం పెద్ద దుమారమే రేపింది. ఉద్యమ కారుని రూపంలో డబ్బులు దండుకుంటున్నాడని పేరుకే పెద్దమనిషి అని చేసేవి అన్ని చిన్న పనులే అని నియోజకవర్గ ప్రజలకు ఏమి చేయలేదని ఇలా వ్యక్తిగతమైన అనుచిత వాఖ్యలు చేయడంతో ఇక్కడి టిఆర్‌ఎస్ శ్రేణులను కోపోద్రిక్తులను చేసింది. మహేశ్వరం శివారు రాములు నాయక్‌తండాలో నైటు బస చేసిన అనంతరం సోమవారం ఉదయమే పాదయాత్ర ప్రారంభించారు. పోలీసులు షర్మిలకు ముందస్తు ఆదేశాలు జారిచేసి పాదయాత్రలకు అనుమతులు ఉన్నాయా అని అడిగారు. పాదయాత్రకు అనుమతి ఉందని చెప్పి మండలంలోని రాజపల్లి, ముగ్ధుంపురం గ్రామాల మీదుగా చెన్నారావుపేట మండల కేంద్రం నుండి పాదయాత్ర కొనసాగింది. టిఆర్‌ఎస్ నాయకులు పట్టణంలో షర్మిల దిష్టిబొమ్మ దగ్ధం చేసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి విమర్శించారు. ఇంతటితో ఊరుకోకుండా చెన్నారావుపేట మండలం శంకరతండాలో షర్మిల బస్సుతో పాటు కారు అద్దలను ద్వంసం చేయడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసి ఆమె అరెస్టుకు కారణమైంది. షర్మిల ఎమ్మెల్యే పెద్దిపై వ్యక్తిగతంగా అనుచిత వాఖ్యలు చేయడమే దీనంతటికి కారణమనే విమర్శలు వచ్చాయి.

# అభివృద్ధిని మరిచి అక్రమ సంపాదనపై ఆరాటం





**ఎమ్మెల్యే పెద్దిపై షర్మిల విమర్శలు**

*చెన్నారావుపేట, ప్రభాతవార్త*

ఇచ్చిన హామీలు నెరవేర్చక స్థానిక ఎమ్మెల్యే అక్రమ సంపాదనపై దృష్టి పెట్టాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రజా సంకల్ప పాదయాత్ర సోమవారం ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. రాజపల్లె నుండి మొదలైన పాదయాత్ర ముగ్ధుంపురం, పాతముగ్ధుంపురం చెన్నారావుపేట, నెంబర్ వన్ కాలనీ ఖాదర్‌పేట జల్లి, శంకరంతండా మీదుగా కొనసాగింది. ప్రజలు షర్మిలకు ఘన స్వాగతం పలుకుతూ నీరాజనాలు తెలిపారు. కనివిని ఎరగని రీతిలో యాత్రకు ప్రజల మద్దతు ఎంతో లభించింది.

చెన్నారావుపేటలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది పై ఘాటు విమర్శలు చేశారు. పేరులోనే పెద్ది అయిన ఎమ్మెల్యే అభివృద్ధిలో మాత్రం అట్టడుగున ఉన్నారన్నారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారులు అస్తవ్యస్థంగా ఉన్నాయన్నారు. ప్రజలకు కనీస సదుపాయాలు అందించని ఎమ్మెల్యే పదవిలో ఉండేందుకు అనర్హుడన్నారు. అభివృద్ధిని కాంక్షించని ఎమ్మెల్యేకు కర్రు కాల్చివాత పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. నర్సంపేట ప్రాంతంలో కారిడార్ ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడం రహదారుల విస్తరణ వంటివి హామీలకే పరిమితం అయ్యాయన్నారు.

**నాటి వైఎస్‌ఆర్ ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నారు....**

కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి నేటికి ప్రజల గుండెల్లో నిలిచి ఉన్నాడన్నారు. అదికారంలోకి రాగానే పంట రుణాల మాఫీ, ఆరోగ్యశ్రీ అమలు, ఫీజు రియంబర్స్‌మెంట్ 46లక్షల నిరుపేదల ఇండ్ల నిర్మాణం, 108, 104 ఆరోగ్యశ్రీల ఏర్పాటు, ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించిన మహోన్నత వ్యక్తి అన్నారు.



అలాంటి వ్యక్తి కూతురుగా వచ్చిన తనను ప్రజల ఆశీర్వాదం అవసరమన్నారు. రానున్న రోజుల్లో ప్రజల మద్దతు ఉంటే తాము అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎలాంటి సమయంలోనైనా తాము ప్రజల వెంటే ఉన్నానన్నారు.

**పలు చోట్ల వైఎస్ చిత్రపటాలకు పూలమాల...**

కాగా పాదయాత్రలో పలు చోట్ల దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి



చిత్రపటాలకు పూలమాల వేశారు. ముగ్ధుంపురంలో ఎంపిటిసి ఎంపిటిసి చీకటి స్వరూప ఓదేలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ చిత్రపటం వద్ద షర్మిల కుటుంబ సభ్యులతో కలిసి నివాళ్లర్పించారు. అలాగే పాతముగ్ధుంపురంతో పాటు చెన్నారావుపేటలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాదు కొమురారెడ్డి ఇంటి వద్ద వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పాటు వైఎస్‌తో ఉన్న అనుబంధాన్ని కొమురారెడ్డి పంచుకున్నారు. ఇలాగే ప్రధాన రహదారి వెంట వైఎస్ అభిమానులు, కార్యకర్తలు ప్రజలు తరలివచ్చారు. అలాంటి వారందరిని షర్మిల ఆప్యాయంగా పలకరించి మరోసారి తన యొక్క అభిమానాన్ని చాటుకుంది. ఈ యాత్ర కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్‌తో పాటు మండల బాధ్యులు జక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ఎంపీపీ బుర్ర రజిత, జడ్పీటీసీ రుద్రమ దేవి**

*వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :* వెంకటాపూర్ మండల కేంద్రంలో శివసాయి గ్రామ సంఘం అధ్యక్షురాలు ఇంద్రజ ఆధ్వర యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర ్పంచ్ మేడబోయిన అశోక్ ఆధ్వర్యంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్‌లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కేసీఆర్



రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పోశాల అనిత వీరమల్లు, జంగిలి శ్రీలత రవి, డీపీఎం గోవింద్ చౌహాన్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏఈ కళ్యాణి, పీఏసీఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, ఎపిఎం సుజాత, సీసీ ఐలయ్య, ఏఈఓ ఫియాజ్, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, విఓఏ లు యాకుబీ, మంజుల, ప్రమీల, సరోజన, పద్మ,

# మహిళా జనోద్ధారకుడు జ్యోతిబా పూలే

**మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్**

*వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :* మహాత్మ జ్యోతిబా పూలే 132 వ వర్ధంతిని పురస్కరించుకొని సఖి కేంద్రం ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాడల్ స్కూల్‌లో వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాబేటి కరుణాకర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సఖి సిబ్బంది కేసు వర్కర్స్ సాధన, మౌనికలు మహిళా హక్కులు, చైల్డ్ యాక్ట్, సఖి సేవలు, పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ కరుణాకర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘ సంస్కర్తని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామన్నగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*ఏటూర్‌నాగారం, నవంబర్ 28, ప్రభాతవార్త:* మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఇట్టి కేంద్రాన్ని రైతు సమన్వయసమితి గ్రామ కో ఆర్డినేటర్ అల్లి శ్రీనివాస్, సర్పంచ్ దొడ్డ కృష్ణ, ఎంపీటీసీ అల్లి సుమలతల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సధ్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకు ధాన్యం విక్రయించుకోవాలని, మధ్య దళారుల భారిన పడి మోస పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఇట్టం నాగరాజు, ఉప సర్పంచ్



దోమల మహేష్, రైతులు సోమేశ్వరరావు, రామారావు, సుంకరి పెదబాబు, గుండెపు నాగులు, సంఘం సభ్యులు బండారు శంకర్, సత్యమ్మ,సిసి నాగమణి,లక్ష్మీ రాజ్యం, రైతులు పాల్గొన్నారు.

# సాంఘిక దురాచారాలను రూపుమాపిన జ్యోతిబాపూలే

**స్వేచ్ఛ సమానత్వంకై పోరాడిన మహనీయుడు**

**టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**

**జ్యోతిబాపూలే అవార్డు గ్రహీత రేండ్ల సంతోష్**

*ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :* సాంఘిక దురాచారాలను రూపుమాపి స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మహాత్మ జ్యోతిబాపూలే నేషనల్ అవార్డు గ్రహీత రేండ్ల సంతోష్‌లు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జ్యోతిబాపూలే 132వ వర్ధంతి



ఉత్సవాలను సోమవారం ఘనంగా జరిపారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాటా ్లడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా సత్యశోధక్ సమాజ్ అనే ఒక సామాజిక సంస్కరణ ఉద్యమ సంస్థను స్థాపించారని, దీనివల్ల అణగారిన పీడిత వర్గాల కోసం పోరాటం మొదలు పెట్టారు. సాంఘిక దురాచారాలను రూపుమాపారని, నాగరికత అంటే ఏంటో ఆ రోజుల్లోనే ఆయన నిరూపించారని తెలిపారు. మనుషులంతా ఒక్కటేనని, అందురు సమానవత ్వంతో బ్రతకాలని, మానవత విలువలతో కూడిన సౌభ్రతృత్వాన్ని అలవరుచుకోవాలని అన్నారు. జ్యోతిబాపూలే ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడతనపల్లి మోహన్, మెడారం ట్రస్టుబోర్డు సభ్యులు సానికొమ్ము ఆదిరెడ్డి, చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య, చల్వాయి గ్రామకమిటి అధ్యక్షులు పూర్ణచందర్, టిఆర్ఎస్ నాయకులు నేరెళ్ల శంకర్, రఘువీర్, గజ్జి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో

**నిరుపేదలకు టార్పాలిన్ కవర్‌ల పంపిణీ**

**కృతజ్ఞతలు తెలిపిన జవహర్‌నగర్ సర్పంచ్**

*వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పూడి గుడిసెవాసులకు సోమవారం టార్పాలిన్ కవర్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ శనిగరపు రమ రమేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదల పరిస్థితిని గమనించి గుడిసెవాసులకు ఆదుకునేందుకు ముందుకు వచ్చిన రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని ఆమె అన్నారు. రెడ్ క్రాస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం పాటుపడుతున్న రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా అధ్యక్షులు, కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యలకు సర్పంచ్ శనిగరపు రమ రమేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లురి వెంకట్రామ్ నరసయ్య, బుడిమె రాజు,నర్సింహస్వామి, గూడూరు మహిపాల్ రెడ్డి, అన్నారం తిరుపతి, తాళ్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 132వ వర్ధంతి

**పూలే ఆశయాలను కొనసాగించాలి**

**జన్ను రవిమాదిగ, నెమలి నర్సయ్య మాదిగ**

*ములుగు, నవంబర్ 28, ప్రభాతవార్త :* సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడు మహాత్మ జ్యోతిరావు గోవిందరావు పూలే 132వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య మాదిగలు మాటా ్లడుతూ పూలే ఆశయాలకనుగుణంగా దేశప్రజలు సంఘటితంగా అజ్ఞానంపై యుద్ధం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. మూఢ నమ్మకాలను పారద్రోలి సమ సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ములుగు టౌన్ అధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, మహాజన బీసీ సంఘ నాయకులు రఘుమహాజన్, మాదిగ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చుంచు రవి మాదిగ, మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్ మాదిగ, నద్దునూరి రమేష్, ఇనుముల రామస్వామి, ఒరుగంటి అనిల్, బోడ రాములు పాల్గొన్నారు.



# హ్యాండ్ వాష్ ప్లాంటును ప్రారంభించిన కలెక్టర్

## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం... ములుగు కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :

పరిశుభ్రత తోనే ప్రజలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ ౹దేవిపేటలో ఆరోగ్య ఉపకేంద్రంలో కేర్ ఇండియా ద్వారా ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత ద్వారా మనం వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చునని సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చే రోగులు తప్పనిసరిగా హ్యాండ్ వాష్ ప్లాంట్ వద్ద చేతులను పరిశుభ్రంగా కడుగుకోవాలని తెలిపారు. ఉపకేంద్రంలో ఉన్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వైద్యాధికారిని, సిబ్బందిని ఆరోగ్య కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆరోగ్య ఉపకేంద్రం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి లక్ష్మీదేవిపేట ఉపకేంద్రంలో చాలా కాలం నుండి వైద్యాధికారి పోస్టు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టు ఖాళీగా ఉందని, పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో మాట్లాడి పోస్టును భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి డా. పార్వతి సుప్రసేన, ఏఎన్ఎంలు స్వర్ణలత, వజ్ర, ఆశాలు సబిత, కవిత, వినోద, రాజ్యలక్ష్మి, సుమలత, రజిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



మహబూబాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:

జిల్లాలో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలిచ్చిన వినతులను తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు జిల్లా కేంద్రంలోని ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం విన్నవించుకోవడం జరిగిందని, అందుకు అధికారులు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, ఏవో వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వారినుంచి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం ప్రజావాణిలో 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన వినతులను దరఖాస్తులను పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. అట్టి సమాచారాన్ని దరఖాస్తుదారులకు వివరంగా తెలియపరచాలన్నారు. ప్రజావాణి ద్వారా మరింత వేగంగా సేవలు అందించాలని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ సోమవారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు ప్రజావాణి ఉంటుందని ఈఅవకాశాన్ని జిల్లాలోని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రెవెన్య డివిజనల్



అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో ప్రాజక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, జిల్లా లోని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్ అలీ, జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించాలి



భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త

జిల్లాలోని ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన వినతులను పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 35 ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సంబందిత అధికారులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం



**పూర్తిస్థాయిలో హాజరుకాని అధికారులు**

**సభజరుగుతుండగా**

**పోన్ రిసివింగ్,వాట్సప్‌లతో చాటింగ్‌తో నిర్లక్ష్యంగా అధికారులు**

**నిధులు లేకుండా పనులేలా చేయాలి**

**వర్కార్డర్లు ఇవ్వకుండా ఓరల్‌గా చేప్తె ఏలా పనిచేస్తారు ?**

**బిల్లుల కోసం విసిగిపోయి, తిరుగుబాటుకు సిద్దం మౌతున్నాం : సర్పంచ్‌ల సంఘం దిక్కారం**

నెల్లికుదురు,నవంబర్ 28,ప్రభాతవార్త

మండలంలోని అయా గ్రామాల ప్రజాసమస్యలను గుర్తించి,తమను గెలిపించిన ప్రజా సమస్యలను తీర్చడం కోసం సభలో చర్చించి,ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం కోసం ప్రతి మూడు నెలలకోసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టాల్సిన మండల సర్వసభ్య సమావేశం అధికారుల నిర్లక్షయంతో ప్రజాసమస్యలు వెలిక్కిరాకుండా పోతున్నాయి, దీనికితోడు కొంత మంది ప్రజాప్రతినిధులు సైతం మండల సర్వసభ్య సమావేశంనకు హాజరుకాకపోవడంతో ప్రజాసమస్యలపై ఏపాటి శ్రద్ద ఉందో తెలుస్తుందని,మండల సభకు హాజరుకాని అధికారులు ప్రజాప్రతినిధులపై మండల ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.అదే విదంగా మూడు నెలలకోసారి జరుగాలి మండల సభ అన్నట్లు మాత్రమే సభ నిర్వహాణపై సమావేశానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు గత సభలో చర్చించి అంశాలు ఏమైనా తీర్చబడ్డాయా అని సమావేశంలో వేదికపై కూర్చున్న అధికారులను పాలకపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే నిలదీయడం విశేషం. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశంను నిర్వహించడాని మొదలు పెడ్తుతుండగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బీముడు,రాష్ట్రసర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి జోక్యం చేసుకుని సమావేశానికి ముందు సర్పంచ్‌లుగా మేము సభ దృష్టికి తీసుకరావాల్సిన సమస్యలు ఉన్నాయని వాటిని సభలో మాట్లాడిన తరువాతనే సభ నడువాలని,లేకుండా సర్పంచ్‌లందరూ బైకాట్ చేస్తామనడంతో చేసెది ఏమియూ లేకపోవడంతో సంఘం తరుపున వారు మాట్లాడుతూ... గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధుల విడుదలలో జాప్యం ఎందుకు చేస్తున్నారని, ఇట్లయితే గ్రామాల్లో పనులేలా చేయాలనీ,నిధులు లేకుండా పనులేలా చేయాలి, వర్కార్డర్లు ఇవ్వకుండా ఓరల్‌గా చేప్తె ఏలా పనిచేస్తారని ? ఓరల్‌గా చెప్పి మీరు ట్రాన్సువర్లు అయితే మేము చేసిన పనులకు బాద్యులేవ్వరని, గ్రామపంచాయతీలకు స్టేట్,సెంట్రల్ నిధులు ఇవ్వకుండా క్రీడా ప్రాంగణాలను నిర్మించాలని వత్తిడి చేయడం ఏమిటనీ,గత 3సంవత్సరాల క్రితం అధికారులు సర్పంచ్‌ల చేత బలవంతగా నిర్మించేలా చేసిన రైతు వేధికల బిల్లుల్లో సగం ఇంతవరకు రాలేదని, ప్రస్తుతం గ్రామపంచాయతీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో సిబ్బంది తిరుగుబాటు చేసె పరిస్దితి నెలకొందని బిల్లుల కోసం విసిగిపోయి, తిరుగుబాటుకు సిద్దం మౌతున్నామని సర్పంచ్‌ల సంఘం తరుపున దిక్కార స్వరం వినిపించారు. అనంతరం ఎంపిడిఓ శేషాద్రీ మాట్లాడుతూ... మీ ప్రతిపాధనలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని అంతకన్నా మేము చేసేది ఏముందని మీరె చెప్పండని సూచించారు.అనంతరం శాఖల వారిగా సమావేశం నిర్వహించారు.కాగ సమావేశంలో విద్యుత్ ఏఈలపై తమతమ గ్రామాల విద్యుత్ సమస్యలు తీర్చడంలో మీరు శాఖ న్యాయం చేయడంలేదని సర్పంచ్‌లు,ఎంపిటీసిలు ఆగ్రహాం వ్యక్తం చేశారు.విశేషం ఏమిటంటే నెల్లికుదురు, మునిగలవీడు ఇద్దరు ఏఈ మారి,నూతన ఏఈలు ఇద్దరు మహిళా అధికారులు రావడంతో మొదటిసారి కాబట్టి మీకు కొంత సమయం ఇస్తున్నామని,కనీసం వచ్చే మండల సభవరకైనా పూర్తి చేయండని ఎంపిటీసి వేశాల క్రిష్ణతోపాటు పలువురు సర్పంచ్‌లు నిర్లక్ష్యం వహించోద్దని సూచించారు.అలా సభ జరగుతున్న సమయంలో అధికారులు తమకేమి పట్టనట్లు ప్రజాసమస్యలను తీర్చాల్సిన అమూల్యమైన సమయాన్ని కొందరు తమ పోన్లలో మాట్లాడుకుంటూ,మరికొందరూ వాట్సఫ్‌లలో చాటింగ్ చేసుకుంటూ ఉండటాన్ని గమనించిన ప్రజలు తీవ్ర ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.సభకు హాజరుకాని,నిర్లక్ష్య వైఖరితో సభలో ఉంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని,నిర్ధిష్టమైన సమయం ఇచ్చినప్పుడు అసమాయానికి మండల సభ జరిపించాలని,కానీ 2గంటలకు అని 3గంటలకు నిర్వహించడం కాదని,సమయపాలన పాటించాలని సరైన సమాయానికి సభ నిర్వహించాల్సిన ఎంపిడివో తీరుపై ప్రజాప్రతినిదులు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,వైస్ ఎంపిపి, ఎంపిడివో శేషాద్రీ, తహాశీల్దార్ యోగీశ్వర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు బీముడు,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,ఉబ్బని అనీల్, రాజు, నరేష్, నారాయణరెడ్డి, ఉప్పలయ్య, అశోక్‌గౌడ్, గాయపు జయపాల్‌రెడ్డి ఎంపిటీసిలు వెన్నాకుల వాణిశ్రీనివాస్, మదన్‌లాల్, వేశాల క్రిష్ణయ్య, దూడి, మండల కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, వివిద శాఖల అధికారులు రవీందర్‌రెడ్డి, గుగులోతు రాము, డాక్టర్ శ్రవణ్‌కుమార్, విద్యుత్ ఏఈలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# సీరియస్‌నెస్ లేని మండల సర్వసభ్య సమావేశం

## సమావేశం ముగిసే వరకు లేని అధికారులు

## ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులు

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మచ్చ అనసూర్య అద్యక్షతన ఆయా శాఖల అధికారులతో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.కాని ఈ సభలో ఎలాంటి సీరియస్‌నెస్ కనపడడం లేదని సమావేశానికి హాజరయిన పలువురు అభిప్రాయపడ్డారు.హాజరయిన ఆయా శాఖల అధికారులు చేసిన పనులు మరియు చేయాల్సిన పనులపై సభలో చర్చించడం జరిగింది.ఈ సందర్బంగా సమావేశంలో గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసీలు ఆయా శాఖల అధికారులపై మండి పడ్డారు.కేవలం సభలకు మాత్రమే హాజరవుతున్నారని గ్రామాలలో ప్రజలకు ప్రజాప్రతినిదులకు అందుభాటులో ఉండడం లేదంటున్నారు.మండల సభతో ఎలాంటి ఫలితం ఉండడం లేదని వ్యక్తపరుస్తున్నారు.ఇందులో భాగంగా పలు సమస్యలపై సర్పంచ్‌లు సభలో తెలియపరిచారు.సభలో తెలిపిన సమస్యలను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు ఎంపిటిసిలు కోరారు.ఈ సమావేశానికి ముఖ్య అతిదులుగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి హాజరయి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలపై చర్చించుకొని సమస్యల పరిష్కారం కోసం మండల సభను నిర్వహించడం జరుగుతుంది.కాని పలు శాఖల అధికారులు హాజరయి మరి కొందరు గైర్హాజరు కావడం జరిగింది వచ్చిన పలు శాఖల అధికారులు కూడా సభ మద్యలోనే వెళ్లడంపై ఆగ్రహం వ్యక ్తం చేశారు.అధికారులు ప్రజాప్రతినిదులకు అందుబాటులో ఉండాలన్నారు.కొత్తగా ఏర్పాటయిన మండలంలో గోదాం ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కొడెపాక సుమలత,వైస్ ఎంపిపి చందా కుమారస్వామి,ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్,ఎంపిఓ అఫ్జల్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇరుకైన వీధిలో విచ్చలవిడిగా డబ్బాలు



బల్దియా ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని డాల్ఫిన్ వీధికి చెందిన స్థానికులు సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అక్రమంగా వీది ప్రారంభంలో ఇటీవల రాత్రికి రాత్రే ఎటువంటి సమాచారం లేకుండా డబ్బాలు రోడ్డుకు అడ్డంగా వేశారని ఫిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే అత్యంత రద్దీగా ఉండే ఈ డాల్ఫిన్ వీధి ప్రారంభంలోనే విచ్చలవిడిగా డబ్బాలు వ్యాపార సముదాయాల ఎదుట వేయడం వల్ల పాదాచారులకు వచ్చిపోయే వాహనాలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని స్థానికులు ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందని వారు తెలిపారు. ముఖ్యంగా ఎటువంటి అనుమతులు లేని స్థలంలో ఎంతో ఇబ్బందిగా ఉండే ఇరుకైన గల్లీలో ఇంత విచ్చలవిడిగా డబ్బాలు వేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురౌతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా బల్దియా అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై బల్దియా ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?

### స్పందించిన స్థానిక కార్పోరేటర్...

స్థానికుల ఫిర్యాదలు మేరకు గతంలో ఇలాంటి డబ్బాలు ఉండడం వల్ల స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డామని స్థానికులు, వ్యాపార యజమానుల ఫిర్యాదుల మేరకు ఆ డబ్బాలను తొలగించడం జరిగిందని వారు తెలిపారు. ఇటీవల డాల్ఫిన్ వీధి ప్రారంభంలో వేసినటువంటి డబ్బాల విషయంపై మాకు ఎటువంటి సమాచారం లేదని కొందరు పనికట్టుకొని మాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని స్థానిక కార్పోరేటర్ గందె కల్పన నవీన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి పనులను మేం ప్రోత్సహించబోమని వారు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్న ఎమ్మెల్యే

## మాజీ ఎమ్మెల్యే బీజేపి రాష్ట్ర నాయకుడు మొలుగూరి భిక్షపతి



నడికూడ,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని బీజెపి రాష్ట్ర నాయకుడు,పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆరోపించారు.సోమవారం భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అద్యక్షులు మార్త బిక్షపతి ఆద్వర్యంలో ప్రభుత్వ బాలికల పాఠశాలను సందర్శించి పరిశీలించారు.అనంతరం మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత ్వం ఎన్నికల హామీలు కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య అని అధికారం లోకి వచ్చి 8 సంవత్సరాలు అవుతన్నా నేటి వరకు హామిగానే మిగిలిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్,రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రదానకార్యదర్శి ఆర్‌పి జయంత్ లాల్, స్థానిక కౌన్సిలర్లు భద్రయ్య, పూర్ణాచారి, పరకాల మాజీ మన్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, జిల్లా నాయకులు దార్న నారాయణ దాసు, మామిళ్ళపల్లి సారంగపాణి, పట్టణ ప్రధానకార్యదర్శి గాజుల నిరంజన్, ఉపాధ్యక్షుడు నాగెల్లి రంజిత్, పాలకుర్తి తిరుపతి, కార్యదరి ్శ దంచనాల సత్యనారాయణ, పాడిశెట్టి శ్రీనివాస్, కుంటమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న చెన్నకేశవుల ఆలయం

## -ఆలయ నిర్మాణస్థల పరిశీలన



సంగెం, నవంబర్ 28, ప్రభాతవార్త

పంచాయితీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహయంతో సంగెం మండలం కాపుల కనపర్తి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎర్రబెల్లి గోపాల్ రావు ఆధ్వర్యంలో రూ. 2కోట్ల పైచిలుకు వ్యయంతో నిర్మిస్తున్న చెన్న కేశవుల ఆలయ నిర్మాణం కోసం స్థానిక పెద్ద చెరువు వద్ద ఆహ్లాదకరమైన స్థలంలో దేవాలయాన్ని నిర్మించడానికి సోమవారం సర్పంచ్ గోపాల్ రావు సంగెం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూటి సారంగపాణితో కలిసి దేవాలయం నిర్మాణం కోసం స్థానిక బలం పరిశీలించడానికి వైష్ణవ పూజారులచే స్థలపరిశీలన చేశారు. అనంతరం సర్పంచ్ గోపాల్ రావు మాట్లాడుతూ చెన్నైకి చెందిన ప్రముఖ శిల్పి పొన్ను స్వామి సంరక్షణలోనే దేవాలయ నిర్మాణము గావించనున్నట్లు త్వరలోనే దేవాలయ పనులు ప్రారంభిస్తామని ఇట్టి దేవాలయం క్రీస్తు శకం నాటి కాకతీయుల పాలనా కాలంనాటి శిల్ప కళా తరహాలోనే ఉట్టిపడే విధంగా అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. దేవాలయ నిర్మాణానికి కావాల్సిన నిధులు మంత్రి దయాకర్‌తో సహ ప్రముఖుల సహాయార్థంతో గ్రామ ప్రజల అండదండలతోనే దేవాలయ నిర్మాణాన్ని నిర్మించతలపెట్టామని ఇందుకు స్థానిక గ్రామ ప్రజలు నాయకులు దేవాలయం పూర్తయేంతవరకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ సారంగం, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు దుగ్యాల దేవేందర్ రావు, ఆరూరి రమేష్, శ్రీనివాస్, పేరాల రాంమ్మూర్తి, చంద్రమౌళి, వార్డు మెంబర్లు స్థానిక ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో 'విషపూరిత' మొక్కలు



ఐనవోలు,ప్రభాతవార్త

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి ఆలయ ఆవరణంలో తూర్పు ముఖ ద్వారాన డివైడర్ మధ్యలో కొనో కార్పస్ మొక్కలు వేపుగా పెరిగాయి.ఈ మొక్కల పువ్వు ల ద్వారా శ్వాసకోస సమస్యలు తలెత్తడంతో ప్రభుత్వం వాటిని నిషేదించింది.దీని వేర్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైపులు,ఎలక్ట్రికల్ వైర్లలోకి కూడా చొచ్చుకుపోతాయి.అందుకే ప్రభుత్వం కొనో కార ్పస్ మొక్కలను ఎక్కడ నాటవద్దని,పెంచవద్దని ఆదేశాలు జారీ చేసింది.మల్లన్న జాతర సమీపిస్తున్న తరణంలో స్వామివారి దర్శనానికి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారు.మానవాళి ఆరోగ్యానికి పెనుముప్పుగా మారిన కొనో కార్పస్ మొక్కలను ఆలయ అధికారులు స్పందించి వెంటనే తొలగించి వాటికి బదులు వేరే మొక్కలను నాటాలని భక్తులు,స్తానికులు కోరుతున్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి వెల్లువెత్తిన వినతులు

## అధికారులు పరిష్కరించడం లేదనే వాదనలు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర కమీషనర్ పి.ప్రావీణ్య, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 87 వినతులు రాగా, వివిధ విభాగాల వారిగా వివరాల్లోకెళ్తే ఇంజనీరింగ్ విభాగం 12, మంచినీటి సరఫరా విభాగం 5, టౌన్ ప్లానింగ్ విభాగం 53, పన్నుల విభాగం 11 ప్రజారోగ్య శానిటేషన్ విభాగం 6గా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరిగిందన్నారు. కాగా ప్రతి సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్నటువంటి ప్రజావాణిలో వారం వారం ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపంతో వచ్చిన ఫిర్యాదులకు కిందిస్థాయి ఉద్యోగులు స్పందిచకపోవడం, ఈ క్రమంలోనే ప్రజలు చేసిన ఫిర్యాదులు పరిష్కరించడం లేదని ఉన్నతాధికారులకు ఒత్తిళ్ల రాగానే ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినప్పటికీ కింది స్థాయి ఉద్యోగులుమాత్రం ఉన్నతాధికారుల ఆదేశాల బేఖాతర్ చేస్తూ నెలల తరబడి కాలయాపన చేస్తూ ఫిర్యాదులను పట్టించుకోవడం లేదనే వాదనలు ప్రజల మధ్య బహిరంగంగా వినబడుతున్నాయి. బల్దియాలో ముఖ్యంగా సంబంధిత శాఖలలో ఉద్యోగుల కొరతను అధికారులు కారణంగా చూపుతూ, నిర్దేశించిన సమయంలో ప్రజల సమస్యలక పరిష్కరించలేక పోతున్నామని వారు వాపోతున్నారు. ఉద్యోగులు, ఉన్నతాధికారులకు ఏమాత్రం సహకరించడం లేదనే ఆరోపణలు అధికారుల మధ్య గుసుగుసలుగా వినబడుతున్నాయి. నెలలు గడిచిన కొన్ని ఫిర్యాదులు పరిష్కారం కాక ఆ ఫిర్యాదులే మరల ప్రజావాణికి వచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం, పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారానికి అధికారులు, సిబ్బంది చొరవ తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర మేయర్ చొరవ తీసుకొని సకాలంలో అధికారులు స్పందించేలా చర్యలు తీసుకోవాలని, బల్దియా అధికారులు పూర్తి సమన్వయంతో ఉన్నతాధికారులకు సహకరిస్తూ ప్రజల సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారాలు చూపాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఇంచార్జ్ ఎస్ఈ రాజయ్య, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ కమీషనర్లు అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాస్ రెడ్డి, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, ఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య చందా కాంతయ్య జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిదిగా జిల్లా కలెక్టర్‌న డా.బి గోపి

## అలరించిన పూర్వ విద్యార్థులు. సంఘ కర్తలు

వరంగల్ ప్రభాతవార్త, నవంబర్ 28:

నగరంలోని ఎ.వి.వి కళాశాల ధాత చందా కాంతయ్య జయంతి వేడుకలు డా.నాగబండి నర్సింహారావు అధ్యక్షతన సోమవారం కళాశాల ప్రాంగనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిదిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా.బి.గోపి, డా.చామర్తి ఉమామహేశ్వర్ రావు పాల్గొని జయంతి వేడుకలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జ్ఞానాన్ని అందించే విద్యాసంస్థలు ధారాదత్తం చేసిన చందా కాంతయ్య లాంటి మహానుభావులు చిరస్మర నీయుడని ఇలాంటి వ్యక్తులు అరుదుగా జన్మిస్తారని అన్నారు. ఏడు వసంతాల కళాశాల చరిత్రలో తమలాంటి మేధావులు చరిత్రకారులు సామాజిక వేత్తలు లాంటి వారు తయారు కావడానికి కారనం చందాకాంతయ్య లాంటి గోప్పవారే కారనం అన్నారు. అలాంటి మహోన్నత లాంటి వ్యక్తుల జయంతి వేడుకలకు మంజూరు కావడం సంతోషంగా ఉందని కళాశాలలో చదువుకునే విద్యార్థిణీ విద్యార్థులు జీవిత లక్ష్యాలను ఎన్నుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని సమాజంలో సముచిత గౌరవం సంపాదించు కోవాలని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకునే పూర్వ విద్యార్థుల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ దా.గోపి ఇలా చాలా మంది ఇంజనీర్లుగా డాక్టర్లుగా, రాజకీయ నాయకులుగా ప్రభుత్వ ప్రైవేట్ రంగాల్లో స్థిరపడి సమాజ సేవల్లో మందున్నారని గుర్తు చేశారు.



కళాశాల అభివృద్ధికోసం పూర్వ విధ్యార్థులు తమకు తోచినంత సహాయ సహాకారాలు అందించడం గౌరవించ దగ్గ విషయం అని ఈ సంధర్బంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సంజీవరావు, జూనయర్ కళాశాల ప్రిన్సిపాల్ దా.ఎ విజయేందర్ రెడ్డి, ఏడివి విధ్యాసంస్తల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, గౌరవ పాలక వర్గ సభ్యులు కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం విధ్యార్థిని విధ్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

**జనగామ టౌన్, నవంబరు28 ప్రభాతవార్త :**

అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావుపూలే అని డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. మహాత్మా



జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా సోమవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ మాచర్ల భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త అని, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సంఘసంస్కర్త సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షులు గన్ను కార్తిక్, ప్రధాన కార్యదర్శి తుంగ కౌశిక్, వెంపటి అజయ్, మల్లేశ్, గంగరాజు దినేష్, ఈశ్వర్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

**జనగామ టౌన్, నవంబరు28 ప్రభాతవార్త :**

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి బాధితుడికి అప్పగించినట్లు సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బాదితుడు, పోలీసులు తెలిపిన



వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన మిద్దెపాక సిద్దులు సెప్టెంబరు 29వ తేదీ నాడు జనగామ బస్టాండ్ సమీపంలో తన సెల్‌ఫోన్ (వోప్పో ఎఫ్9 స్మార్ట్‌ఫోన్)ను పోగొట్టు కున్నట్లు తెలిపారు. టెక్నాలజీ సాయంతో తిరిగి ఆ సెల్‌ఫోన్‌ను సోమవారం సీఐ శ్రీనివాస్ బాధితుడికి అప్పగించడమే కాకుండా ఈవిషయంలో ప్రతిభ కనబర్చిన పోలీస్‌కానిస్టేబల్ ఐ.సురేష్, జి.రమేష్‌లను సీఐ శ్రీనివాస్ అభినందించారు.

## ఆన్‌లైన్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**లింగాలఘణపురం, నవంబరు28 ప్రభాతవార్త :**

ఆన్‌లైన్ మోసాలపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సీతారాం సూచించారు. లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలో సోమవారం సాయంత్రం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా చేసిన వాహనాల తనిఖీలలో లైసెన్స్‌లు లేని, నెంబర్‌ప్లేట్లు లేని పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ సీతారాం హాజరై మాట్లాడుతూ సైబర్‌క్రైం నేరాలు, రోడ్డుభద్రత నియమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రజలు తమ ఫోనుకు వచ్చే అనసరమైన లింకులు, మెసేజ్‌లు గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలపట్ల మోసపోతే వెంటనే 1930కు కాల్‌చేసి తెలుపాలన్నారు. మోటారుసైకిళ్లపై తిరిగే ప్రతీ ఒక్కరు విధిగా హెల్మెట్ ధరించి రావాలని, డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. చెడువ్యసనాలపై గుట్కా, మాదకద్రవ్యాలు, జూదం వంటివాటికి దూరంగా ఉండాలని హితవుపలికారు. కార్యక్రమంలో సీఐలు సంతోష్, రాఘవేందర్, ఎస్ఐలు వినయ్, ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వడ్డెర్లను ప్రభుత్వం గుర్తించి సమస్యలను పరిష్కరించాలి

**బచ్చన్నపేట, నవంబరు28 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలోని వడ్డేర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి తమకు రావాల్సిన న్యాయబద్ధమైన హక్కులకోసం వారు డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా బచ్చన్నపేటమండల కేంద్రంలో తెలంగాణ వడ్డెరసంఘం



అండ్ చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షులు అండ్ చైర్మన్ శివరాత్రి అయిల మల్లు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు శివరాత్రి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లపు మధుకర్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రాజనర్సయ్య తహసీల్దార్ వినయలతకు వినతిప్రతం అందచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ వడ్డెరలను బీసీనుంచి తొలగించి ఎస్టీలో చేర్చాలని, వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటుచేసి చైర్మన్‌ను నియమించాలని, కార్పోరేషన్‌కు వేయికోట్ల నిధులు ఇవ్వాలన్నారు. వడ్డెర్లకు బండ క్వారీలపై ఇరవైశాతం హక్కులను కల్పించాలని, కార్మికులు వృత్తిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.20 లక్షలు, గాయపడిన వారికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం అంది ంచాలన్నారు. అలాగే నామినేట్ పదవులను వడ్డెరలకు కేటాయించాలని, ప్రతీ జిల్లాకేంద్రంలో వడ్డెర కమ్యునిటి హాల్ ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లను వివరించారు.కార్యక్రమంలో మండల వడ్డెరసంఘం అధ్యక్షులు దండుగుల రాజు, నాయకులు శివరాతి బాల ఎల్లయ్య, శివరాత్రి మల్లయ్య, బాలరాజు, నరేష్, చిన్నమల్లయ్య పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ వరంగల్I డిపోమేనేజర్‌ను కలిసిన టీఆర్‌ఎస్‌వీ నాయకుడు

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు28 ప్రభాతవార్త :**

తెలంగాణరాష్ట్ర రవాణాసంస్థ టీఎస్ ఆర్‌టీసీ వరంగల్1 డిపో మేనేజర్ నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్ పి.శ్రీనివాసరావును తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం టీఆర్‌ఎస్‌వీ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి నాయక్ డిపోమేనేజర్ కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా చిరంజీవినాయక్ మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో ఆర్‌టీసీ సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు దూరప్రాంతాల నుంచి రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని గ్రామాలకు బస్సుసౌరనయం లేకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని, వారు పాఠశాలకు రావాలంటే ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేస్తు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అన్నిగ్రామాలకు రూట్‌సర్వే చేయించి బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంను కోరారు.



## గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలి

**పాలకుర్తి, నవంబరు28 ప్రభాతవార్త :**

గొల్లకురుమలకు గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్



అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సంఘం మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశం ముందుగా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐలేష్ మాట్లాడుతూ గొల్లకురుమలకు జీవో 559, 1016లను పూర్తిస్థాయిలో అమలు పరచాలని గొర్రెలకు ఉచితంగా బీమాపథకం చేపట్టాలని, ప్రమాదవశాత్తు గొర్రెలకాపరి మరణిస్తే పదిలక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 50సంవత్సరాలు నిండిన గొర్రెలకాపరులకు నెలకు మూడువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలన్నారు. డిగ్రీ చదివిన గొల్లకురుమ పిల్లలకు రూ.30లక్షలు ఎలాంటి ష్యూరిటీ లేకుండా లోన్‌సౌకర్యం కల్పించి గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి జి.రమేష్, సలేంద్ర సోమన్న, లింగన్న, యుగేందర్, వెంకన్న, కొంగరి ఐలోని భిక్షపతి, తొడుసు దామోదర్ ,శ్రావణ్‌భాస్కర్, వెంకటేశ్వర్లు, రమేష్‌రాజా, గజ్జెల్లి వెంకన్న, నీరటి చంద్రయ్య,పులి గణేష్, ఘణపురం ఎల్లయ్య సాంబయ్య పాల్గొన్నారు.

## 30న జరిగే రైతుమహాధర్నాను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, నవంబరు28 ప్రభాతవార్త :**

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంగారాఘవరెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జరిగే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మండలకాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ



పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయ సమస్యలపై జరుగుతున్న అక్రమాలను వెంటనే అరికట్టాలని కోరారు. రాష్ట్రంలో పేదలకు పంచిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు టీఆర్‌ఎస్‌పార్టీకి తగిన బుద్ధిచెబుతారని అన్నారు. సమావేశంలో పార్టీనాయకులు భార్గవ్, చిలువేరు పెంటయ్య, ఆదినారాయణ, భాస్కర్, బైకాని ఐలేష్,మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## చెకుముఖి పోటీల్లో ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థులు

**స్టేషన్‌ఘన్‌పూర్ నవంబరు28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కస్తూర్బా విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. అందులో పదవ తరగతి విద్యార్థిని ఎస్.శ్రావ్యశ్రీ, 9వ తరగతికి చెందిన శ్వేత, 8వ తరగతికి చెందిన వి.స్వాతిశ్రీ ద్వితీయ బహుమతులు సాధించారు. ఈసందర్భంగా సోమవారం గైడ్ టీచర్ జి.సుధా, స్పెషల్ ఆఫీసర్ డి.రేణుక, బోధన సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జ మల్హార్‌రావు, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని తాడిచర్ల పిఏసిఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఎడ్లపల్లి, కొండంపేట గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ ఇంచార్జ్ ఛైర్మన్ ప్రకాష్ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధరను కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తుందని, దీన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు జనగామ స్వరూప-బాపు, అడ్డూరి స్వామి, ఎడ్లపల్లి ఉపసర్పంచ్ తోట రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు దేవరనేని రాజేశ్వరరావు, బోయిన రాజయ్య, కో-ఆప్షన్ సభ్యుడు ఆయూబ్ ఖాన్, మండల నాయకులు కుంభం రాఘవ రెడ్డి, కోట రవి, వాల యాదగిరి రావు, రాజయ్య, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది

జ మల్హార్‌రావు, నవంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర సిబ్బంది సమయపాలన పాటించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్య కేంద్రం ఎక్కడో ఊరి బయట లేదు. గ్రామ పంచాయతీ పక్కనే ఉన్న పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఉపకేంద్రం ఎప్పుడూ చూసిన తాళం వేసి దర్శనమిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా వైద్య ఉన్నతాధికారులు పట్టించుకోని ఉపకేంద్రాన్ని సమయ పాలన పాటించి ప్రజలకు వైద్య పేవలందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



జ కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

మహత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా కాటారం మండలకేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఎస్‌పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు మాట్లాడుతూ..కుల వివక్షతకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన మానవతా వాది, బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బొడ్డు రాజ్ కుమార్, బిసి సంఘం డివిజన్ అధ్యక్షుడు కుమార్, నియెజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్, కాటారం మండల కన్వీనర్ మౌలానా, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేష్, కాటారం బివిఎఫ్ అధ్యక్షుడు బొడ్డు రాజేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పొట్ట పోషం పాల్గొన్నారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు



జ కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పీక కిరణ్, అక్కల బాపు మాట్లాడుతూ..18వ శతాబ్దంలో భారతదేశంలోని మహరాష్ట్రలోని ఒక గ్రమాంలో జన్మించిన మహత్ముడు జ్యోతిరావు పూలే అని అన్నారు.మత చాందస వాదుల దుర్మార్గాలను ఎండగడుతూ దళిత బహుజన కులాల వారిని దరి చేర్చుకొని వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి తాను తన భార్య సావిత్రిబాయి జీవితాలను దళిత కులాలకు విద్యను బోధించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహత్ముడు జ్యోతిరావు పూలే అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు బొంతల రాజు, పులిగంటి సడవలి, బిసీ సంఘం నాయకులు అంగడి గణేష్, సంతోష్, పందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ నూతన భవన నిర్మాణానికి తీర్మానం



జ మహముత్తారం, నవంబర్ 28, ప్రభాతవార్త

మహముత్తారం పిఏసిఎస్ కార్యవర్గ సమావేశాన్ని సోమవారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంత కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే భవనానికి రుణం మంజూరు అయినట్లు కార్యవర్గ సమావేశంలో ఛైర్మన్ సోమ శాంత కుమార్ వెల్లడించారు. త్వరగా భవన నిర్మాణం చేపట్టేందుకు కార్యవర్గ సమావేశంలో తీర్మాణం చేసినట్లు వారు ప్రకటించారు. ఈసమావేశంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, డైరెక్టర్‌లు ఇనుకొండ వెంకట్ రెడ్డి, లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, వేల్పుల సమ్మక్క, కంపె రాజయ్య, సోదారి మల్లమ్మ, సిఈఓ మార్క శ్రీధర్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన లక్ష్మీదేవర సామాగ్రి



జ కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివారం అర్ధరాత్రి లక్ష్మీ దేవర అమ్మవారి గుడిలో అగ్ని ప్రమాదంతో విగ్రహాలు, వస్తు సామాగ్రి ధ్వంసం అయినట్లు సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ తెలిపారు. ఈమేరకు సంఘటనకు సంబంధించిన కారణాలను తెలుసుకొని తమవంతుగా సహాయం చేస్తామని వారికి భరోసా కల్పించారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ ముక్కెర రమ్మశ్రీ-తిరుపతి. వార్డు సభ్యులు కోటపర్తి శ్రీను, టేకు సంతోష్, తూటి నారాయణ, కస్తూరి సమ్మయ్య, బెచ్చయ్య, పూజారి కొలకని లక్ష్మణ్ ఉన్నారు.




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### -తెరాస మండల మహిళ అధ్యక్షురాలు రమాదేవి

### -ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



జ మహముత్తారం, నవంబర్ 28, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహత్మా జ్యోతిరావు పూలే అని టిఆర్ఎస్ పార్టీ మహముత్తారం మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి అన్నారు. సోమవారం మహముత్తారం మండలకేంద్రంలో మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సమసమాజ నిర్మాణానికి బీజం వేసి మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియడారు. మహిళలను విద్యకు దూరం చేసి మనువాద సిద్ధాంతానికి చరమగీతం పాడి సొంతగా పాఠశాలలను ప్రారంభించి విద్యావంతులను తీర్చిదిద్దిన మహోన్నత మూర్తి అని అన్నారు. మహిళలకు విద్యను అందించడానికి తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పి తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన మహనీయుడని అన్నారు. అంటరానితనం, వెట్టిచాకిరికి వ్యతిరేఖంగా అనేక ఉద్యమాలు చేసి పురుషులతో పాటు స్త్రీలకు సమాన విద్య అవకాశాలు ఉండాలని చెప్పాన వారన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



జ కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎంపిపి పంతకాని సమ్మయ్య జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో యంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ ఆర్.ఉపేంద్రయ్య, పిఆర్ ఏఈ అశోక్ కుమార్, ఏపిఓ ఎన్.వెంకన్న, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడి ఖర్చులకు సహకరిస్తా..

### -టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి



జ కాటారం, నవంబర్ 28, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారి గుడి ప్రమాదవశాత్తు కాలిపోగా సోమవారం గుడిని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి సందర్శించారు. గుడికి కావలసిన ఖర్చులలో తనవంతు సహాయం అందిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. నారాయణ రెడ్డితో పాటు వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## గణపేశ్వరాలయం కోటగుళ్ల అభివృద్ధికి సహకరిస్తాం

**-ములుగు ఏఎస్‌పి సుధీర్ రామ్నాద్ కేకాన్**

**-ఆలయానికి రూ.25వేల వాటర్ ఫ్రిడ్జ్ బహుకరించిన ఎన్ఆర్ఐ**

**-ఏఎస్‌పి చేతుల మీదుగా అందజేసిన ఎన్ఆర్ఐ**

*గణపురం, నవంబర్ 28, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని గణపేశ్వరాలయం కోటగుళ్లు ఆలయ అభివృద్ధిలో తనవంతు సహయ సాకారాలు ఎల్లవేళలా అందజేస్తామని ములుగు ఏఎస్‌పి సుధీర్ రామ్‌నాధ్ కేకాన్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా బండారుపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఈర్ల రాజ్యలోఈ్మ రవీందర్ దంపతులు రవీందర్ మాతృమూర్తి ఈర్ల లక్ష్మీ లచ్చవ్వ జ్ఞాపకార్థం రూ. 25వేలతో వాటర్ ఫ్రిడ్జ్ ఆలయానికి బహుకరించగా వాటర్ ఫ్రిడ్జ్‌ను ములుగు ఏఎస్‌పి సుధీర్ రామ్‌నాధ్ కేకాన్ చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు. ఈసందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ..ఆలయ నిర్వాహణలో



కోటగుళ్లు పరిరక్షణ కమిటీకి తమవంతు సహకరాం తప్పక ఉంటుందన్నారు. ఆలయానికి వాటర్ ఫ్రిడ్జ్‌ను అందజేసిన ఎనఆర్ఐ రాజ్యలక్ష్మి రవీందర్ దంపతులను ఏఎస్‌పి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఏఎస్‌పిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని గోమాతలకు ఏఎస్‌పి పండ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, పరిరక్షణ కమిటీ గైరవ అధ్యక్షుడు మామిండ్ల మల్లిఖార్జున గౌడ్, నూనేటి శ్యామ్, చిర్ర మధు గౌడ్, నరేష్ పానిగంటి గణేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ

*గణపురం, నవంబర్ 28, ప్రభాతవార్త*



గణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా ఓరుగంటి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షునిగా అరెల్లి కుమార్, దిండు ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా మామిళ్ల మల్లేష్ యాదవ్, కార్యదర్శి పసునూటి శంకర్ కోశాధికారి మాదాసు అర్జున్, కార్యవర్గ సభ్యులుగా పూజారి రవి గౌడ్, రొంటాల సాంభయ్య, కొండపాక చంద్రమౌళి, వాడిక సంజీవ్, ఏగోళం రమేష్, రాపర్తి సమ్మయ్య, సంపంగి కిరణ్, ఎండి హైముద్దీన్‌లను ఎన్నుకున్నారు.

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**-వడ్డెర డిమాండ్లను నెరవేర్చాలి**

**-వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు గొల్లెన శ్రీను**

*రేగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త*



తరతరాలుగా వివక్షకు గురౌతు పేదరికంలో మగ్గుతున్న వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు గ్లొలన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ షరీఫ్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు గొల్లన రమేష్, గొల్లన జంపయ్య, గొల్లన నరసయ్య, గొల్లన సదయ్య, గంధం సమ్మయ్య, గంధం బక్కయ్య, గంధం సాంభయ్య, శివరాత్రి రవి, శివరాత్రి ఓదేలు, శివరాత్రి నరసయ్య పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్సీ పరామర్శ

*రేగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో వివిధ గ్రామాలకు చెందిన మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను సోమవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి పరామర్శించారు. మండలకేంద్రంలోని తెరాస నాయకులు బోయిని వినోద్ నాయనమ్మ మృతి చెందగా పరామర్శించి ఓదార్చారు. రావులపల్లి గ్రామానికి చెందిన రావుల సికిందర్, బాగిర్థిపేట గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ బండి మల్లయ్య, నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. గణపురం మండలంలోని కుందూరుపల్లి గ్రామానికి చెందిన సుమారు 50మంది తెరాస నాయకులు రేగొండ మండలకేంద్రంలో ఎమ్మెల్సీ సిరికొండను మర్యాద పూర్వకంగా కలిసి వారి సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు లెంకల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి ఈర్ల సదానందం, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ గోపు భిక్షపతి, ప్రచార కార్యదర్శి వావిలాల రమేష్, బోయిని వినోద్ కుమార్, గుర్రాల సుమన్ రెడ్డి, బూర్గుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మెపా మండల అధ్యక్షుడుగా రాజు

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండల ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొపేషనల్స్ అసోసియేషన్ (మెపా) అద్యక్షుడుగా సాద రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు కౌటం రమేష్ ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అద్యక్షుడుగా సాధ రాజు, ప్రధాన కార్యదర్శిగా గొడుగు శ్రీకాంత్, ఉపాద్యక్షుడుగా ఆలేటి శ్రీకాంత్, అంకిరెడ్డి రవి, పిట్టల కిరణ్, సంయుక్త కార్యదర్శిగా గోల్కొండ రాజు, దొంతరబోయిన అశోక్, కోశాధికారిగా కొడిమాల రాజు, మూగ రాజు, కిన్నెర ప్రదీఫ్, కీసర యాదగిరి, రెడ్డి ప్రణయ్, ఆకుల రాకేష్, స్వామి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అద్యక్షుడు వెంగల ఆంజనేయులు, మహాసభ ఉపాద్యక్షుడు చాడ కిష్టస్వామి, సలహాదారులు చెక్క బాబురావు, రమణ, జోడు ఈశ్వర్ పాల్గొన్నారు.

## మహేష్‌కు సన్మానం

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త*



ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా నియ మించ బడిన రేణుకుంట్ల మహేష్‌ను సోమ వారం భూపా లపల్లి పట్టణంలో ఘనంగా సన్మానం చేశారు. ఎంఆర్ పిఎస్ రాష్ట్ర అద్య క్షుడు వంగపల్లి శ్రీనివాస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడుగా రేణికుంట్ల మహేష్‌ను నియమించిన సందర్భంగా నాయకులు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టే పోరాట, ఆందోళన కార్యక్రమాల్లో ముందుంటానని వెల్లడించారు.

## నిజాం నిరంకుశ పాలనలో అనేక చిత్రహింసలు

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*



నిజాం నిరంకుశ పాలనలో అలనాటి తెలంగాణ సమాజం అనేక చిత్రహింసలకు గురికావటం జరిగిందని, ముఖ్యంగా తెలంగా ణలోని హిందువులు, మహిళలపై అనేక దాడులు, అవమానాలు క్రూరమైన చిత్రహింసలు జరిగాయని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి ముడుపు యాదిరెడ్డి అన్నారు. సోమవారం మంజూర్ నగర్ ఏఎస్ఆర్ నగర్‌లో నైజాం విముక్త స్వతంత్ర్య అమృతోత్స వాల కమిటీ ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యాదిరెడ్డి మాట్లాడారు. యువతీయువకులకు రజాకార్ల పాలనలో తెలంగాణ ప్రాంతంలో మహిళలపై జరిగిన అవమానాలు, అకృత్యాలు, మారనకాండలపై నృత్యరూపంలో వివరించారు. గుర్రం రవీందర్ అద్యక్షత వహించగా నిట్ అసిస్టెంట్ ప్రొపేసర్ కానాపురం ఉదయ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, బుర్ర సదయ్య, సాయిరెడ్డి, తిరుపతిరెడ్డి, దేవరావు, సూరనేని జనార్ధన్‌రావు, సాయిని భాస్కర్, అడుప రాజయ్య, విగ్నేష్ పాల్గొన్నారు.

## పోడు భూములపై కలెక్టర్ సమీక్ష

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*



పోడు భూముల సర్వేను ప్రణాళిక బద్దంగా నిర్వహించి అర్హత కలిగిన గిరిజనులకు హక్కు పత్రాలను అందేలా కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, ఆర్డీవో శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాదివస్‌లో వినతుల స్వీకరణ

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

ప్రజల పిర్యాదులను సత్వరమే విచారణ చేపట్టి న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 15 పిర్యాదులను స్వీకరించిన ఎస్పీ సంబందిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

## గ్రామ సభలో పోడు రైతులకు నిరాశ

*భూపాలపల్లి రూరల్, నవంబర్ 28, ప్రభాతవార్త*



కోటి ఆశలతో హక్కు పత్రాలు వస్తాయని ఎదురుచూస్తున్న పోడు రైతులకు గ్రామ సభలలో నిరాశ మిగిలిందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రం పొందుటకు అర్హత కలిగి ఉన్నప్పటికి పోడు గ్రామ సభలలో చర్చించకుండా ఆఫ్ఆర్‌సి కమిటీతో తిర్మానం చేయించి రైతులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కలెక్టర్‌కు వివరించినా ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి మరో మారు సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. నాయకులు దయ్యం వినోద్, పిట్టల రమేష్, మెండ వెంకటయ్య, పిట్టల గణపతి, శేఖర్, రాజయ్య, సంజీవ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నియామక పత్రాల పంపిణీ

*భూపాలపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గ్రేడ్ 2 పరీక్ష ద్వారా అర్హత కలిగి ఉత్తీర్ణులైన జిల్లాలోని 10 మంది అంగన్‌వాడీ టీచర్స్‌కు సూపర్‌వైజర్‌గా నియామక పత్రాలను కలెక్టర్ భవేశ్‌మిశ్రా అందజేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్‌లకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్ పాల్గొన్నారు.

# పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### పూలేకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

ప్రభాతవార్త ప్రతినిధి,మహబూబాబాద్ :

మహాత్మాజ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం టిపిసిసి ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ , మాజీ జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పట్టణ ఓబిసి అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..** పూలే సేవలను కొనియాడుతూ నాడు స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాల పూర్వమే భారతదేశంలో ఉన్నటువంటి సామాజిక సాంస్కృతిక అసమానాత్వాలపై పోరాడిన దీశాలి పూలేననాన్నారు. పూలే బడుగుబలహీన వర్గాలలో సామాన్యమైటువంటి కూరగాయాలు, పూలు అమ్ముకునేటువంటి బిసి వర్గాలకు చెందిన మాలి కులంలో జన్మించి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన మొక్కవోని దీక్షతో తన ప్రాథమిక విద్యను పూర్తిచేసుకొని ఆ తర్వాత కుటుంబ పరిస్థితుల దృష్ట్యా చదువును మానేసి తన తండ్రి వ్యవసాయ పనులకు సహాయపడుతూ ఇంటి వద్దనే ఉండేవాడు. అయిన చదువుపైన ఉండేటువంటి మక్కువతో రాత్రిళ్ల దీపం వెలుగులలో అనేక పుస్తకాలను,గ్రంథాలను చదివాడు. తన పసితనం 13 సంవత్సరాల వయస్సులోనే తనకు 9 సంవత్సరాల పూలేను పెళ్లి చెసుకొని స్త్రీ విద్య ప్రాముఖ్యతను గ్రహించి సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి దళిత వాడలలో భారత దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ఏర్పరిచిన ఆదర్శమూర్తి పూలేనన్నారు. నాడు స్త్రీలపై చదుగుతున్నటువంటి అకృత్యాలకు,అరచకాలకు వ్యతిరేకంగా పోరాడి బాల్య వివాహ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండ ఆ చట్టాలను రద్దుచేయించిన ఘనత పూలేకు దక్కిందన్నారు. నాడు వితంతువులపై జరుగుతున్న అకృత్యాలకు వ్యతిరేకంగా వితంతువులు, పునర్ వివాహం చేసుకోవచ్చుని ప్రకటించి వితంతు పునర్ వివాహ చట్టాన్ని చేయించి వితంతు శరణాలయాలు స్థాపించాడని తెలిపారు. నేడు ఉన్నటువంటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బ్రహ్మణవాదాన్ని నెత్తినెత్తుకొని మన చట్టాలకు ఊతం ఇస్తూ బడుగు బలహీన వర్గాలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నది. దీనిని ప్రజలు గమనించాలని,ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగాపోరాడాల్సిన అవసరం ఉందని, పూలే ఆశయాలను కొనసాగిద్దిమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు చిన్నం సీతారాములు, మైనార్టీ జిల్లా నాయకులు హారుణ్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, పట్టణ ఎస్‌టి సెల్ నాయకులు తేజావత్ శంకర్‌నాయక్, పట్టణ ఓబిసి నాయకులు బడేటి కరుణాకర్, కొత్త యుగేందర్, ఎస్‌కె యాకూబ్‌పాష పాల్గొన్నారు.



# పూలె స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలు నిర్మించాలి

- ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలె వర్ధంతి వేడుకలు

- పూలె విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నేతలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 28, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు మహాత్మ జ్యోతిరావు పూలె జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని దాంతో సామాజిక ఉద్యమాలు నిర్మించి సమసమాజ స్థాపన కోసం ముందుకు సాగాలని వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలె విగ్రహానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పూల మాల వేసి నివాళులు అర్పించారు.

**........ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలె విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, లింగాల వీరభద్రం, సీతారాములు, ఎండి. అరుణ్, తేజావత్ శంకర్ నాయక్, వెన్నమల్ల వెంకట స్వామి, కర్ణాకర్, కొత్త యుగంధర్, ఎస్‌కె. యాకూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

**....... సిపిఎం ఆధ్వర్యంలో**


జిల్లా కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలె చిత్రపటానికి ఆయన వర్ధంతిని పురస్కరించుకొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, అధ్యక్షులు యనమల కిరణ్, జిన్నా లచ్చయ్య, మందుల మహేందర్, ఇస్సంపల్లి సైదులు, దర్గయ్య, చంటి, శేషం, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

**.......... ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో**

మహాత్మా జ్యోతిరావు పూలె వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నేతావత్ వెంకన్న నాయక్, సురేందర్ నాయక్, అమ్మ, నాయిని కుమారస్వామి, అధ్యాపకులు, సంఘ జిల్లా అధ్యక్షులు వాగంటి ప్రభాకర్, కార్యదర్శి ధరావత్ బద్రి నాయక్, కె. శ్రీనివాస్, యాకయ్య, పాల్గొన్నారు.

**........ అమనగల్‌లో**

మండలంలోని అమనగల్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలె వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మండల వైస్ ఎంపీపీ యల్ది మల్లయ్య, సర్పంచ్ పూజారి మంగమ్మ వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణ్ వెంకటరెడ్డి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, ఏఎన్ఎం విజయ, విస్సారపు దామోదర్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాందేవ్ బాబాపై నిర్భయ కేసు నమోదు చేయాలి

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి

మహబూబాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:

యోగాగురువు రాందేవ్ బాబా యోగా పేరుతో, ఆసనాల పేరుతో అర్ధనగ్న దుస్తులు వేసుకొని సన్యాసి అవతారమెత్తి మహిళలపై అసభ్యకరంగా మాట్లాడారని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సిపిఐ సెంటర్‌లో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో యోగాగురువు రాందేవ్ బాబా చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా పేరుతో వ్యాపారం చేసుకుంటూ కార్పొరేటట్ దోపిడీకి పాల్పడుతున్నారని, సాధువుల ముసుగులో ప్రవచనాల పేరుతో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే చెప్పుదెబ్బలు తింటారని హెచ్చరించారు. అదేవిధంగా తక్షణమే యోగా గురువు రాందేవ్ బాబాపై నిర్భయ కేసు నమోదు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు హలీమా, రఫియా, విజయలక్ష్మి, ముదుసు రాణి, తుంపల్లపెల్లి లక్ష్మి, ఉమ, పద్మ, మంజుల, కవిత, గంగ, వంగ సమ్మక్క, రజియ, రషీదా, జరీనా, అనూష, స్వప్న, శైలజ, తదితరులు పాల్గొన్నారు.






# భూ కబ్జాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకురావాలి

- లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 28, ప్రభాతవార్త:

జిల్లా నడిబొడ్డున పిజి యూనివర్సిటీ కళాశాలకు సంబంధించిన భూములను ఈ ప్రాంత మంత్రి, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్లు కాపాడలేకపోతున్నారని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందచేశారు. పిజి కళాశాల భూమిలో నిర్మించుకున్న ఇళ్లను మున్సిపల్ అధికారులు తొలగించాలని కబ్జాకు గురైన భూమిపై సమగ్ర విచారణ జరిపించి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పెద్దకిష్టాపురం, సత్యనారాయణపురం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటి ఉపాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని వేర్వేరు కార్యక్రమాలలో సర్పంచులు, డైరక్టర్లు, రైతులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంటను మద్యదళారులకు తక్కువ ధరలకు అమ్మి మోసపోవద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా, రైతుకు అనుకూలంగా దాన్యం కొనుగోలు చేసి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాందాస్, ఉపసర్పంచ్ ఎన్.శ్రీలత, సొసైటీ డైరక్టర్లు వెంకటేశ్వర్లు, మండల విస్తరణ అధికారి రాజశేఖర్, సంఘం సిఈఓ సింగు వెంకటేశ్వర్లు, రైతులు రామారావు, బలరాం, చెన్ను, హరిప్రసాద్, విజయ్‌కుమార్, తదితరులున్నారు.



# జిల్లా పోలీసు అతిథి గృహానికి భూమి పూజ

మహబూబాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త:

ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి నూతన జిల్లాగా ఏర్పడ్డ మహబూబాబాద్ జిల్లా పోలీస్ అతిథి గృహానికి సోమవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌తో పాటు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ కె. శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌లు పాల్గొని భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, డిఎస్పీలు, సిఐలు, తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయాల కోసం కృషిచేయాలి

**నెల్లికుదురు,నవంబర్ 28,ప్రభాతవార్త**

బడుగు,బలహీన వర్గాల అభివృద్దికోసం ఆహర్నిషలు కృషిచేసిన మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని జాతీయ మాలమహానాడు పోలీట్ బ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్ అన్నారు.సోమవారం జ్యోతిరావుపూలే మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో పూలే 132వ వర్దంతిని పురష్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి వివిద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళ్ళర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డితో కలిసి మాట్లాడుతూ. ...స్త్రీలకు చదువే వద్దని అందరు వ్యతిరేఖించిన కూడ జ్యోతిరావు పూలే ఓ అడుగు ముందుకువేసి రాత్రివేళలో స్త్రీలకు అక్షరభా ్యసం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు.అంతేకాకుండ సమసమాజ స్థాపనకోసం పూలే దంపతులు ఇద్దరు తమ జీవితాలను దారపోశా రన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,ప్రజాసపంఘాల నేతలు గుండెపాక ఉప్పలయ్య,గొల్లపెల్లి విజయబాబు,పెరుమాండ్ల తిలక్,బిర్రు యాకయ్య,తాళ్ళ ప్రభాకర్,దాసరి ప్రకాష్,సూదగాని ఉపేందర్,పొన్నం రాము,మునిగంటి కుమార్,బాణాల సంజీవ,మందుల ప్రభాకర్,రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో.....**


నర్సింహులపేట : అణగారిన వర్గాల అశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో పూలే 132వ వర్దంతిని పురష్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో పరుశారాములు,సతీష్,దివ్య, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## తండాలోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**జఫర్‌గడ్, నవంబరు28 ప్రభాతవార్త :**

మండలంలోని ముగ్దుం తండా శివారు అవుసలితండా సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఐ నాయకులు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను కలిసి వినతిపత్రం అందచేసినట్లు సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులాపూర్ గ్రామం నుంచి కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడిన తండాలను నిధులు నామమాత్రంగా ఉండడంతో అభివృద్ధికి నోచుకోకుండా పోయిందన్నారు. ఇటీవల ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా రోడ్లు, ఇండ్లు ఇస్తామని అంతర్గత సీసీరోడ్లు మంజూరు చేయాలని అర్హులైన వారికి దళితబంధు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తండావాసులు టీఆర్ఎస్ నాయకులు, బానోతు స్వామినాయక్, మొగలగాని కుమార్, బానోతు రమేష్, రడపాక సత్తయ్య, యాదగిరి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల నాయకుడు జ్యోతిరావుపూలే

**జనగామ, నవంబరు28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌చార్జి నీర్మాల రత్నం హాజరై మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో సంఘసంస్కర్త అయిన మహాత్మా జ్యోతిరావుపూలే అని, దేశంలోని అణగారిన వర్గాలకు ఎంతోసేవలు అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో ఇరుగు మహేందర్, మడిపడిగ చంద్రశేఖర్, పాకాల ఇస్సాక్, గూడూరురాజు, జేరిపోతుల మల్లేశం, రఘు, సుధాకర్, శ్రీనివాస్, అశోక్, ఆనందం, భిక్షపతి, శంకర్, పవన్ పాల్గొన్నారు.



## జిపి వర్కర్స్‌యూనియన్ రాష్ట్రఉపాధ్యక్షులుగా అప్పిరెడ్డి

**గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:**

తెలంగాణ గ్రామపంచాయితీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బండ్ల అప్పిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సోమవారం ఒకప్రకటనలో పెర్కోన్నారు. ఈనెల26, 27తేదిలలో నాగర్‌కర్నూల్‌లో జరిగిన సంఘం రాష్ట్రమహసభల సందర్బంగా ఎంపికచేసినట్లు పెర్కోన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామపంచాయితీ వర్కర్లకు ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని నూతనంగా ఎన్నికైన అప్పిరెడ్డి ఈసందర్భంగా డిమాండ్ చేశారు. భవిష్యత్ కాలంలో పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసి మరింత బాధ్యతను పెంచినందుకు సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు భాస్కర్, జయలక్ష్మీ, పాలడుగు సుధాకర్, కమిటి సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రుపాధ్యక్షులుగా ఎంపికై నందుకు మండల కమిటి నాయకులు, సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు హర్షం ప్రకటించి అభినందనలు తెలిపారు.



## మండలంలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**గార్ల, నవంబర్28 ప్రభాతవార్త:**

అణగారిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురష్కరించుకొని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరరావు, పాలకవర్గం, ఏఎంసి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, సిపిఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్,లతో కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ ధరావత్ సక్రు, తెలంగాణ రైతుహక్కుల సాధన కమిటి, యాదవ మహసభ జిలా అద్యక్షులు సూత్రపు రాజు, నాయకులు రెడ్డిమల్ల ఉమేష్, కళ్యాణ్, వెంకటేష్, లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి, అణగారిన వర్గాల ప్రజలకు సైతం విద్యను అందించాలనే లక్ష్యంగా కృషి చేసిన మహనీయుడు మహత్మ పూలే అన్నారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకొని ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని వారు సూచించారు.





# తొర్రూరు వార్త

## గోవుల సంరక్షణతోనే రైతుల మనుగడ

**నెల్లికుదురు(పెద్దవంగర),నవంబర్ 28,ప్రభాతవార్త**

గోవులను సంరక్షిస్తేనే భవిష్యత్‌లో రైతుల మనుగడ సాధ్యమవుతుందని



తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ ఆగర్వాల్ అన్నారు.మండల కేంద్రంలోని ఎల్‌బి తండలో 10 మంది రైతులకు 20 లేడదూడలను సర్పంచ్ జాటోతు తారపూల్‌సింగ్ నాయక్ తో కలసి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల కు వచ్చే లంపి వ్యాధి వలన రైతులు అందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.ఒకవేళ లంపి వ్యాధి వస్తే గోశాలను సంప్రదిస్తే వ్యాధి నివారణకు మందులు పంపి రైతులకు అన్ని విదాలుగా అదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపం సర్పంచ్ రెడ్యానాయక్, గోశాల కార్యవర్గ సభ్యులు కిరణ్, కమాలాకర్ , అరవింద్,రాము,జగన్,రైతులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**బచ్చన్నపేట, నవంబరు28 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనగామ



ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో మండలంలోని కొన్నె గ్రామానికిచెందిన 40వేలు, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్.కవితకు రూ.24వేలు, గోపాల్‌నగర్ గ్రామానికిచెందిన కడకంచి పవన్‌కు రూ.17వేల విలువైన చెక్కులను బాధితులకు జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పార్టీ నాయకులు అంజయ్య, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్ అహ్మద్, కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, తాతిరెడ్డి శశిధర్‌రెడినడ, శివరాత్రి రాజనర్సు, నర్సిరెడ్డి, తెరాస పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, నాగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ బూడిద శ్రీను పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మండల నాయకులు

**లింగాలఘణపురం, నవంబరు28 ప్రభాతవార్త :**

లింగాలఘనపురం మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. రాజయ్యను కలిసిన వారిలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, మండల పార్టీ సమన్వయ కర్తలు బొల్లంపల్లి నాగేందర్, ఉడుగుల భాగ్యలక్ష్మీ, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

మండలంలోని ఊట్ల గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలను మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం శా స్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేసారు. మొక్కజొన్న పంటలకు లద్దె పురుగు, కాండం తొలుచు పురుగు ఆశిస్తున్నదని, దాని నివారణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. లద్దె పురుగు ఆశించడం వల్ల ఆకులు జల్లెడాకులుగా మారి క్రమేపి చీరికలకు గురవుతాయన్నారు. ఈ పురుగు కండెలను కూడా ఆశించి నష్ట పరుస్తాయన్నారు. లద్దె పురుగు చిన్నగా ఉన్నప్పుడు క్వినాల్‌ఫాస్ లేదా మోనోక్రోటోఫాస్ మందు నీటితో కలిపి పిచికారి చేయాలని, ఎదిగిన లార్వాల అదుపుకు వరి తవుడు, బెల్లంతో మోనోక్రోటోఫాస్ లేదా క్లోరిపైరిఫాస్ కలిపి ఉండలుగా తయారు చేసి సాయంత్రం వేళ పంటలో చల్లాలని లేదా థయోడికార్ ్బ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు వేప గింజన కషాయం లేదా ఎన్‌పివి ద్రావణాన్ని పిచికారి చేయాలని సూచించారు. ఇక కాండం తొలుచు పురుగు 10 నుండి 20 రోజుల వయసున్న పంటను ఆశిస్తుందని, దీని నివారణ కొరకు మోనోక్రోటోఫాస్, లేదా క్లోరాంట్రానిలిప్రోల్ మందును నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. 25-30 రోజుల పంటలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు ఎకరాన 3కేజీల చొప్పున ఆకుల సుడుల్లో వేయాలని, ట్రైకోగ్రామా ఖిలోనిస్ కార్డులను ఎకరాకు 4 చొప్పున రెండు విడతలుగా విడుదల చేయాలని సూచించారు. ఈ విధంగా తెగుళ్ల నివారణకు మందులు పిచికారి చేసి మక్క రైతులు అధిక దిగుబడులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్తలు కిశోర్‌కుమార్, రాంబాబు, ఎఓ రాకేష్, సర్పంచ్ రాజు పాల్గొన్నారు.



## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి సహకరించాలి

*కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కే ంద్రంలోని శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని అయ్యప్ప అన్నప్రసాద కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఓలం చంద్రశేఖర్, పోలేపల్లి యాకుబ్‌రెడ్డిలు విజ్ఞప్తి చేసారు. ప్రస్తుతం ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్థంభానికి, పదునెట్టాంబడికి ఇత్తడి తాపడం పనులు ప్రారంభించడం జరిగిందని, ఇందు కొరకు రూ.15 లక్షల వరకు ఖర్చు వస్తున్నందున దాతలు విరివిగా విరాళాలు అందించాలని కోరారు. ఏకశిల పదునెట్టాంబడి కలిగి ఉన్న రాష్ట్రంలోనే అరుదైన దేవాలయంగా ఉన్న కేసముద్రం అయ్యప్ప దేవాలయం ప్రత్యేకతను చాటుకుంటున్నదన్నారు. ఇంకా అభివృద్ధి చేయడం కొరకు భక్తులందరి సహకారం కావాలని కోరారు. మండల దీక్షా స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే సంవత్స రం రథసప్తమి నాటికి ఇత్తడి తాపడం పనులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్వహణకు, అన్నదాన కార్యక్రమానికి, ఇత్తడి తాపడం పనులకు దాతలు మందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనసరి పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు, అన ్నప్రసాద కమిటి కోషాధికారి బోగోజు నాగేశ్వరాచారి పాల్గొన్నారు.

**ఆలయంలో అన్నదాన కార్యక్రమం....**

స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి లక్కాకుల సత్యనారాయణ తన పుట్టినరోజు సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్ స్‌క్లబ్ మాజీ జోన్ చైర్మన్ చిర్ర యాకాంతంగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు సందర్భంగా విలాసాలకు, ఆర్భాటాలకు ఖర్చు చేయకుండా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోషాధికారి బొప్పిడి రాంమోహన్‌రెడ్డి, వైస్‌ఎంపిపి రావుల నవీన్‌రెడ్డి, మారం సమ్మిరెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.



## కేసముద్రం మార్కెట్‌లో మళ్లీ 'చద్దిమూట'

*కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త*

కేసముద్రం వ ్యవసాయమార్కెట్‌లో రైతులకు అతి చౌకగా భోజనాన్ని అందించే చద్ది మూట కార్యక్రమాన్ని మళ్లీ అమలు చేస్తున్నారు. ఈమేరకు సోమవారం మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావుతో పాటు పాలకవర్గ సభ్యులు ఈ పథకాన్ని ప్రారంభించారు. తమ వ్యవసాయ ఉత్పత్తులతో దూర ప్రాంతాల నుండే వచ్చే రైతుల సౌకర్యం దృష్ట్యా గత సంవత్స రం నుండి అమలు చేస్తున్న చద్ది మూట కార్యక్రమాన్ని ఈ సీజన్‌లో తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు కేవలం రూ.5 లు మాత్రమే భోజనానికి చెల్లించాల్సి ఉంటుందన్నారు. వరంగల్‌కు చెందిన ఎన్జీఓ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి భోజనానికి రూ.26లు తీసుకుంటారని, అందులో మార్కెట్ కమిటీ నుండి ప్రతి భోజనానికి రూ.21 చొప్పున భరించడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్‌లో నూతన విధానాలను అమలు చేస్తూ గతంలో ఉన్న ఆర్థిక లోటును పూడ్చి లాభాల దిశగా తీసుకురావడం జరిగిందన్నారు. రైతులు మార్కెట్ ద్వారా అందుతున ్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, తమ ఉత్పత్తులను దళారుల చేతుల్లో పోయకుండా మార్కెట్‌కే తరలించాలని కోరారు. అదే విధంగా మార్కెట్ ప్రాంగణంలో నిర్మించిన నూతన భవనాన్ని కూడా త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.




## అకౌంటెంట్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలి

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

గిరిజన సంక్షేమశాఖ డిడి కార్యాలయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న అకౌంటెంట్ పనితీరుపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు డిమాండ్ చేసారు. అదే విధంగా అక్కడి ఎటిడిఓపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. గూడూరులో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా డిడి కార్యాలయంలో విధుల నిర్వహిస్తున్న అకౌంటెంట్ తాను ఆడిందే ఆటగా పనులు కొనసాగిస్తున్నాడన్నారు. ముడుపులు చెల్లించందే ఏ ఫైలు ముందుకు కదలదని, తనకు అందరి అండదండలు ఉన్నాయని, తాను ఎది చెపితే అది నడవాలని హుకుం జారీ చేస్తారని ఆరోపించారు. అక్కడి ఓ హాస్టల్‌లో ఇటీవల విందులు, వినోదాలు జరుపుకున్న సంఘటనే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇఎస్‌ఎస్ పథకం లబ్ధిదారులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మహబూబాబాద్ ఎటిడిఓ పరిధిలోని పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్న టీచర్లు, వార్డెన్లను కూడా వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇందుకొరకు ఇద్దరు ఉపాధ్యాయులను ఏజెంట్లుగా పెట్టుకున్నాడన్నారు. తమ స్వార్థం కోసం ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్న వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి ఆలూరి రాజు, కుంజ నర్సింహరావు, పడిగె మంగయ్య, తాటి సునిల్, అల్లెం జంపయ్య, కల్తి శ్రీను, పెనక వెంకన్న, దారం సమ్మయ్య, సిద్దబోయిన జీవన్, బిజ్జ నర్సయ్య పాల్గొన్నారు.




## తహసిల్దార్‌పై విచారణ జరిపించాలి

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

గూడూరు తహసిల్దార్‌పై ఇటీవల జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదుపై విచారణ చేపట్టాలని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ ప్రారంభించని క్రమంలో సోమవారం నాటి గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ శశాంకకు మళ్లీ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే విచారణకు ఆదేశించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని రామన్ననాయక్ తెలిపారు.

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

*తొర్రూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొంది ంచుకోవాలని తొర్రూరు ఆర్డీఓ రమేస్, నిట్ ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి కోరారు.



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వికాస్ హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబురాలు సోమవారం ఘనంగా నిర్వహించగా వారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సైన్స్ ఫలాలను నిజజీవితానికి అన్వయించ ుకోవాలని, ఈ దిశగా వారికి విద్యాబోధన జరగాలని కోరారు. ప్రతి విశయంలో మూలాలలను తెలుసుకొని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొని ఉన్న మూఢ నమ్మకాలు, విశ్వాసాలను శాస్త్రీయ విజ్ఞానంతో ప్రజల నుండి దూరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, జెవివి జిల్లా కార్యదర్శి లింగంపల్లి దయానంద్, కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్రస్థాయి పోటీలకు ఆలేరు, జమాండ్లపల్లి ఉన్నత పాఠశాలలు, తొర్రూరు సెయింట్‌పాల్స్ పాఠశాలలు ఎంపికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేసారు.

## రాష్ట్రస్థాయికి గూడూరు విద్యార్థులు

*గూడూరు, నవంబర్ 28, ప్రభాతవార్త*

జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ సైన్స్ ప్రదర్శనలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన తమ పాఠశాల విద్యార్థులు ఇద్దరు రాష్ట్రస్థాయి సైన్స్ ప్రదర్శనకు ఎంపికైనట్లు గూడూరు బాయ్స్ హైస్కూల్ హెచ్‌ఎం పొడెం కాంతారావు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలో తమ పాఠశాల నుండి కూడా విద్యార్థులు పాల్గొని ఎగ్జిబిట్ ్స ప్రదర్శించారని, ఇందులో ప్రశాంత్, నాగరాజు అనే విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులను, వీరికి గౌడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయుడు డి.అనిల్‌ను హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పీహెచ్‌సీలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

*ఐనవోలు,ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ ్య కేంద్రంలో సోమవారం వ్యాసెక్టమీ పక్షోత్సవంలో భాగంగా కోత,కుట్టు లేని శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు.డిప్యూటీ డిఎంహెచ్‌వో యాకుబ్‌పాషా మండల వ్యాప్తంగా 21మ ందికి శస్త్ర చికిత ్స చేశారు.వ్యాసెక్టమీ చికిత్స చేయించుకున్న వారికి రూ.1100లు పారితోషికంను ఆన్‌లైన్ ద్వారా చెల్లించనున్నారు.అనంతరం జాతీయ స్థాయిలో ఉత్తమ వ్యాసెక్టమీ శస్త్ర చికిత్స నిపుణుడుగా డిప్యూటీ డిఎంహెచ్‌వో యాకుబ్‌పాషా అవార్డు పొందిన స ందర్భంగా ఐనవోలు, కొండ ర్తి మెడికల్ ఆఫీసర్లు జి.శ్రీనివాస్,సుభాష్‌లు ఆయనను సత్కరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు పిఎం కిసాన్ పథకం వర్తించదు



### జిల్లా కలెక్టర్ కె. శశాంక

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ పరిధిలో ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం క్రింద జిల్లా వ్యాప్తంగా ఉన్న పూర్తి సమాచారాన్ని ప్రక్షాళనతో పాటు ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో సంబంధించిన నివేదికలను అధికారులు ఏర్పాటుచేయగా దానిని పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిఎం కిసాన్ యోజన పథకం ప్రక్షాళన కొరకు ఈకెవైసి ప్రవేశపెట్టడం జరిగిందని, రైతులు ఆధార్ నెంబరును ఈ కిసాన్ యోజనకు లింకు చేయకపోవటం వలన 2019 సంవత్సరం తర్వాత వచ్చిన పాస్‌పుస్తకాలు ఉపయోగం ఉండదన్నారు. ఆధార్ నెంబరుకు మొబైల్ నెంబరును గ్రామ తపాలా శాఖ కార్యాలయంలో లింకు చేసుకోవాలన్నారు. ఒకే కుటుంబంలో ఒకే మొబైల్ నెంబరుతో ఇద్దరు లేదా ముగ్గురుకి పట్టాదారు పాస్‌పుస్తకాలకు లింకు ఉన్న కాని ఈకేవైసి కాదని ఒకే రేషన్ కార్డుపై ఉన్న భార్యాభర్తలలో ఒక్కరు మాత్రమే అర్హులన్నారు. ఇందులో ప్రభుత్వానికి ఆదాయపు పన్ను చెల్లించే ప్రైవేట్ వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, వైద్యులు, లాయర్లు, ఫించన్ దారులు, జెడ్పీ చైర్‌పర్సన్, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా పిఎం కిసాన్ పథకం వర్తించదని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ఎం. డేవిడ్, అభిలాష అభినవ్, వ్యవసాయాధికారి ఛత్రునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికల్పనా పథకం లక్ష్యాలను పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. సోమవారం కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధికల్పన పథకంలో ఖాది విలేజ్ ఇండస్ట్రీస్, ఖాదీవిలేజ్ బోర్డ్, జిల్లా పరిశ్రమల శాఖ మొత్తం 75యూనిట్ల లక్ష్యంగాను 22యూనిట్లు వివిధ బ్యాంకులలో రుణం మంజూరు చేయనైనదని, మిగిలిన లక్ష్యాలు జనవరి 2023చివరి నాటికి పూర్తి చేయాలన్నారు. అనంతరం డిస్ట్రిక్ ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. (టీఎస్–ఐపాస్) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆరు పరిశ్రమలకు అనుమతుల కోసం దరఖాస్తు రాగా 11శాల అనుమతులు ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఇప్పటికే ఐదు దరఖాస్తులను పరిశీలించి అనుమతులు ఇచ్చామన్నారు. మిగిలినవి టీఎస్ ఐపాస్ నిబంధనల మేరకు ప్రభుత్వ రూల్స్ అనుసరించి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత, అందరూ ఈ ప్రధానమంత్రి ఉపాధిహామీ పథకం ద్వారా లబ్ధిపొందాలని అందుకుగాను మంగళవారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరగబోయే అవగాహన సదస్సుకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లాపరిశ్రమల అధికారి కె.రమేష్, ఎల్డీఎం శ్రీధర్, ఎలక్ట్రిసిటి డీఈ రవిచంద్ర, కేవీఐసీ రాజేష్‌కుమార్, కేవీఐబీ అశోక్‌కుమార్, సభ్యులు, సర్పంచ్‌లు, డిక్కీసభ్యులు పాల్గొన్నారు.



## విద్య ద్వారానే ఉన్నత స్థానాలు చేరుకోవచ్చు

### కేంద్ర సంచార జాతుల అభివృద్ధి బోర్డుసభ్యులు నరసింహ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సంచార జాతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కేంద్ర సంచార జాతుల అభివృద్ధి బోర్డు సభ్యులు తురుక నరసింహ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బందితో నరసింహ సంచార జాతుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంచార జాతులు వారి జీవన ఉపాధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని, వాటిని పక్కాగా అమలు చేయడానికి సిబ్బంది కృషిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విషయంలో విద్య, ఉపాధి, పారిశ్రామిక ఇలా అనేక యూనిట్లలో వారికి సముచితస్థానం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జనగామ డీసీపీ సీతారాంతో జిల్లాలో ఉన్న సంచార జాతుల గురించి ఎస్సీ,ఎస్టీ కేసుల పెండింగ్ పరిష్కారం తదితర అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. విద్యాశాఖ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఉత్తమమైన బోధనలు అందించాలని, విద్య ద్వారానే సంచార జాతులు వెనుకబడిన జాతులు వెలుగులోకి వస్తాయని అన్నారు. జనగామ జిల్లా నగరానికి దగ్గరగా ఉన్నందున ఇక్కడ సంచార జాతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి అవగాహనతో ఉన్నారని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, వైద్యం, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖ వారిగా నివేదికలు అడిగి తెలుసుకున్నారు. వారికి కల్పిస్తున్న సౌకర్యాలు పథకాలు తదితర అంశాలను ఆయన ప్రస్తావించారు. సంచార జాతులు వెనుకబడిన తరగతులు ఎలాంటి బేధాలు లేకుండా సగర్వంగా ఉండాలని, కేసుల పరిష్కారం దిశగా నిజాయితీగా సేవలు అందించాలని నరసింహ అన్నారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ సంచార జాతులు వారికి ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలు పక్కాగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు ఉపాధి ఇతర పనుల గురించి నరసింహకు కలెక్టర్ వివరించారు. అంతకుముందు కలెక్టర్ డీసీపీ, అదనపు కలెక్టర్ నరసింహకు బోకేతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో జి.రాంరెడ్డి, డీఎం అండ్ హెచ్‌వో ఎ.మహేందర్, డీఈఓ కె.రాము, ఎస్సీ బీసీ సంక్షేమ అధికారులు కోర్నియల్, వెంకన్న, బి.రవీందర్, జిల్లా వెల్ఫేర్ అధికారిణి జయంతి, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయికి ఎంపికైన పెద్దకొడెపాక పాఠశాల విద్యార్థులు

**శాయంపేట, నవంబరు28 ప్రభాతవార్త :** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పెద్దకొడెపాక ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం అనురాధ తెలియచేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో ఎం.రాహుల్, సిహెచ్.రుతిక్, ఎ.జ్యోతిక అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపట్ల పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, చంద్రయ్య, మొగిలి, ఉపాధ్యాయుల బృందంతోపాటు తోటి విద్యార్థులు హర్షం వ్యక్తంచేశారు.



## లక్ష్మీదేవిపేటలో మెగా హెల్త్ క్యాంపు

### లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య




**వెంకటాపూర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** హన్మకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో సోమవారం ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. లయన్స్ క్లబ్ మేరుగు బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య హెల్త్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరార్థులను ఆదుకోవంలో లయన్స్ క్లబ్ వారు ముందుంటారని, గత కోవిడ్ కాలంలో వారి సేవలు మరువలేనవని అన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం ఇచ్చేందుకు మారుమూల ప్రాంతాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. హెల్త్ క్యాంపులో డా. బేతి కవిత, అనంతుల అన్వేష్, డా. సాంబశివరావు, డా. రాంప్రసాద్ రెడ్డి, డా. రామకృష్ణ, ఫార్మసిస్టు అడెపు రాజేంద్ర ప్రసాద్ వైద్య సేవలు అందించారు. వైద్యులు సుమారు 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు. వెంకటాపురం మండల సామాజిక కార్యకర్త భూక్య జవహర్‌లాల్ ఆహ్వానం మేరక ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గట్టు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలో బాగిర్థిపేట పాఠశాల విద్యార్థి ప్రతిభ



**రేగొండ, నవంబర్ 28, ప్రభాతవార్త** బాగిర్థపేట ఉన్నత పాఠశాల విద్యార్థి పోరిక రాహూల్ అండర్–14 షాట్‌పుట్ విభాగంలో ఆత్యుత్తమ ప్రతిభతో ప్రథమ స్థానం సాధించి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకున్నట్లు పాటశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయుడు సూదం సాంభమూర్తి పేర్కొన్నాడు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ..చదువుతో పాటు క్రీడలో విద్యార్థిలో ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వేల్పుల రాజు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంద్రసేన రెడ్డి, వేల్పుల రాజు, ఓనసాక రాజయ్య, అంకం శ్రీనివాస్, సుదమల్ల మురళి, అనురాధ, గుండా రమేష్, రఘులు విద్యార్థి పోరిక రాహూల్‌ని అభినందించి రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ప్రోత్సహించి అభినందించారు.

## కరాటేలో హర్షవర్ధన్ ప్రతిభ

**కేసముద్రం, నవంబర్ 28, ప్రభాతవార్త** మండలంలోని ధనసరి గ్రామానికి చెందిన సింగిల్‌విండో వైస్‌చైర్మన్ కొం డ్రెడ్డి రవీందర్, శ్రీవాణి దంపతుల కుమారుడు హర్షవర్ధన్ మార్షల్ ఆర్ట్స్‌లో తన ప్రతిభను ప్రదర్శించి హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన కెసిఆర్ కప్ కరాటే పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచాడు. హన్మకొండలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న హర్షవర్ధన్ అండర్–14 విభాగంలో కెసిఆర్ కప్ పోటీల్లో పాల్గొన్నట్లు రవీందర్ దంపతులు తెలిపారు. తృతీయ స్థానంలో నిలిచిన హర్షవర్ధన్‌కు నిర్వాహకులు మెడల్ బహుకరించినట్లు

